www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శుక్రవారం 18 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 317 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది

- రాజ్యాంగాధిపతినే నిర్దేశిస్తారా
- గవర్నర్ల తీర్పుపై ఉపరాష్ట్రపతి ఆగ్రహం

న్యూఢిల్లీ, ఏప్రిల్17 ( వెలుతురు):
గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువును నిర్ణయించిన సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పును ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ విమర్శించారు. అలాంటి ఆదేశం దేశ అత్యున్నత

2 లో..





## సోనీ సంస్థను సందర్శించిన రేవంత్ బృందం

కొత్త ఉత్పత్తులపై ఆసక్తిగా తెలుసుకున్న సిఎం

2 లో..

## ఎమ్మెల్యేలలకు కేటాయించిన భూములు స్వాధీనం

- పుప్పాలగూడ భూముల్లో ఐటి టవర్స్ నిర్మిస్తాం
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్,ఏప్రిల్17( వెలుతురు):
హైదరాబాద్ నగరంలోని పుప్పాలగూడలో ఎంపిలు, ఎమమెల్యలేఉ, ఐఎఎస్, ఐపిఎస్‌లకు ఇచ్చిన భూమిని స్వాధీనం చేసుకుంటామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఉమ్మడి ఎపిలో నాటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వీరికి భూమి కేటాయించారు. అయితే ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఇటీవల సుప్రీం తీర్పును ఇచ్చింది ఈ క్రమంలో



2 లో..

## జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం

వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి
ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడికి అంగీకారం
సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్,ఏప్రిల్17( వెలుతురు):
సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ

2 లో..





## భూసమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే అధికారులు

- భూ భారతితో వివాదాలకు శాశ్వత ముగింపు
- భూ అక్రమార్కుల భరతం పడతాం
- మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు,హైదరాబాద్ బ్యూరో / కాజీపూర్ ,ఏప్రిల్ 17:
భూ సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చులేకుండా పరిష్కరించే విధానం నిరంతర ప్రక్రియగా భూ భారతి సాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.



2 లో..

## సోనియా, రాహుల్‌లపై ఇడి ఛార్జ్‌షీటు

హైదరాబాద్ ఇడి కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా
రాహుల్‌కు ఇమేజీని తట్టుకోలేకే కుట్ర కేసులు
మోడీ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్
బిజెపి కుట్రల పార్టీ అన్న వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్17( వెలుతురు):
నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన చేస్తోందని

2 లో..




## బిజెపిని ఓడించడమే మా ప్రథమ లక్ష్యం

- కేసులతో కాంగ్రెస్ అగ్రనేతలను ఇరికించేయత్నం
- ఇడి కార్యాలయం ముందు ధర్నాలో మీనాక్షి నటరాజన్



## కాంగ్రెస్ నేతలను బిజెపి భయపడుతోంది

- అందుకే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు
- 2029లో బిజెపికి నూకలు చెల్లినట్లే
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్, ఏప్రిల్17( వెలుతురు):
కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోందని.. అందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, సోనియా గాంధీలపై ఈడీ నమోదు చేసిన చార్జీషీట్ కు నిరసనగా హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీసు ముందు చేపట్టిన ధర్నాలో డిప్యూటీ సిఎం పాల్గొని మాట్లాడారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడరని చెప్పారు.



2 లో..

## రెండు సంవత్సరాల బదిలీల విధానాన్ని కొనసాగించండి

- టిజిఓ అధ్యక్షుడు ఏలూరి. శ్రీనివాస రావు



హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:
గురువారం రోజున తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ ఎ.సత్యనారా యణ మరియు సెంట్రల్ ఆఫీస్ బేరర్లు ఎం.రామకృష్ణ గౌడ్, పరమేశ్వర్ రెడ్డి, ఎంబి.కృష్ణయాదవ్, శిరీష, షౌకత్ హుస్సేన్ ఎక్సైజ్ టీజీవో కార్యవర్గం ప్రతినిధులు టి.లక్ష్మణ్ గౌడ్, మధు బాబు, సంపత్ కృష్ణ, శ్రవణ్ కుమార్ మరియు అబ్కారీ శాఖ ఉద్యోగులు విష్ణు, సునీత, ఆనంద్ కుమార్ లు కలిసి Excise కమీషనర్ శ్రీ సి.హరి కిరణ్ ఐఏఎస్ మరియు అదనపు కమీషనర్ S.Y. ఖురేషీలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్

2 లో..

## కళాశాల టాపర్లకు క్రీడా సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన పాయల్ శంకర్



- ఘనంగా కళాశాల వార్షికోత్సవం

ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:
ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్ ఆదిలాబాద్ లో కళాశాల క్రీడా సాంస్కృతిక వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆదిలాబాద్ ఎంఎల్ఏ పాయల్ శంకర్ హాజరయ్యారు. కళాశాల మరియు విద్యారంగ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు, విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి నిరంతర ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె సంగీత ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చోడ ప్రిన్సిపాల్ డాక్టర్ అచ్చి శ్రీనివాస్ వైస్ ప్రిన్సిపాల్ కెప్టెన్ జగ్రామ్ అంతర్వేది అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ్ కుమార్ సాంస్కృతిక సమన్వయకర్త రడాపు సంతోష్ కుమార్ అధ్యాపకులు శ్రావణి జ్యోత్స్న రమాకాంత్ గౌడ్ చక్రవర్తి మంజుల అష్రఫ్ అలీ రాజ్ కుమార్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల కేరింతల నడుమ విద్యార్థినులు నృత్యాలు చేశారు.





## ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

- ప్రజలే విసిగిపోయి కూల్చడానికి సిద్ధం ఉన్నారు
- సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్17( వెలుతురు):
తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ను కూల్చే ఆలోచన తమకు లేదని..అవసరమైతే ప్రజలే కూలుస్తారని,మాజీ మంత్రి కేటీ–ఆర్. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. కాంగ్రెస్ సర్కార్ ను కూలగొట్టేందుకు ప్రజలే చందాలు కూడా ఇస్తామంటున్నారని చెప్పారు. కానీ ఐదేళ్లు రేవంతే సీఎంగా ఉండాలని తాను

2 లో..

## గాంధీలది త్యాగాల కుటుంబం

- వారిపై ఛార్జిషీట్ దుర్మార్గం
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## సోనీ సంస్థను సందర్శించిన రేవంత్ బృందం

హైదరాబాద్,ఏప్రిల్17( వెలుతురు):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్‌లో సోనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోనీ కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలుసుకుంది. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అధికారిక పర్యటనలో భాగంగా సోనీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ఆ కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించారు. ఉత్పత్తులతో పాటు- వారి పని తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్‌పై వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్ఎక్స్ మరియు గేమింగ్ రంగంలో హైదరాబాద్ లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్-టు--ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీ- ఏర్పాటు- చేయాలనే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన భవిష్యత్తు విజన్ ను వారితో పంచుకున్నారు.

## ఎమ్మెల్యేలకు కేటాయించిన భూములు స్వాధీనం

ఈ భూమితో పాటుపరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు- చేయనున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. పుప్పాలగూడ భూముల్లో ఐటీ హబ్ ఏర్పాటుపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, రెవెన్యూ, స్పెషల్ పోలీస్ సొసైటీలకు కేటాయించిన ఈ భూమిలో ఐటీ-హబ్‌ను ఏర్పాటు- చేస్తామన్నారు. వివిధ సొసైటీలకు 200 ఎకరాల భూ కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. పక్కనే ఉన్న మరో 250 ఎకరాల టీ-జీఐఐసీ భూములు కలిపి ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ ఐటీ నాలెడ్జ్ హబ్‌తో 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది

కార్యాలయం రాజ్యాంగ పాత్రను దెబ్బతీస్తుందని అన్నారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఆర్టికల్ 145(3) కింద చట్టాన్ని అర్థం చేసుకునే అధికారాన్ని న్యాయవ్యవస్థకు ఇస్తున్నది, కానీ కోర్టులు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇవ్వలేదని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రకారం మీకు ఉన్న ఏకైక హక్కు ఆర్టికల్ 145(3) కింద రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం. అక్కడ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయమూర్తులు ఉండాలని ఉపాధ్యక్షుడు అన్నారు. కాగా.. రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట -టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని స్పష్టంచేస్తూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

## భూసమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే అధికారులు

భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్ట్ ను గురువారం నాడు ఆయన నారాయణపేట్ జిల్లా మద్దూర్ మండలం కాజీపూర్‌లో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో 2025 భూ భారతి చట్టం ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. 2020 రెవెన్యూ చట్టం వలన ప్రజలు అధికారుల చుట్టూ తిరిగారు, 2025 భూభారతి చట్టం వలన అధికారులే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకొని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరిస్తారు. అంతేగాక కొత్త చట్టం వలన ప్రజలకు పైసా ఖర్చులేకుండా పని జరుగుతుంది. ఇకపై గ్రామాలలో భూసమస్యలపై జవాబుదారీతనం లభించేలా త్వరలో గ్రామపరి పాలనాధికారుల నియామకం జరుగుతుంది. ఇంతవరకు అక్రమదారిలో కొంతమంది అక్రమార్కులు స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ, రైతుల భూములను తిరిగి వెనక్కుతీసుకుంటాం. కోర్టులో లేని భూ సమస్యలను పరిష్కరిస్తాం. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో సదరు ఆస్తి వివరాలు కలిగిన మ్యాప్‌ను కూడా జతచేసేలా చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రజలకు ఈ సౌకర్యం కల్పించేందుకుగాను సుమారు ఆరు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించబోతున్నాం. సామాన్యుల భూములకు భద్రత భరోసా కల్పించేలా భూ భారతి చట్టంలో అనేక కొత్త నిబంధనలు ప్రవేశపెట్టాం. మే 1 నుంచి నేడు పైలట్ ప్రాజెక్ట్‌లు ప్రారంభమైన 4 జిల్లాలను మినహాయించి మిగిలిన 28 జిల్లాలలో 28 మండలాలను ప్రయోగాత్మకంగా తీసుకొంటాం. తొలి 4 పైలట్ ప్రాజెక్ట్ మండలాల్లో సమస్యలను జూన్ 2వ తేదీనాడు రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పూర్తిగా పరిష్కరిస్తాం. అదేపద్ధతిని రానున్న కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తాం.ప్రజలకు మేలు చేసే భూ భారతి చట్టాన్ని అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు నిస్సిగ్గుగా ప్రయ త్నించాయి. ధరణి వల్ల ఎన్నో భూసమస్యలు ఉన్న ప్రతిపక్ష సభ్యులు ఈ చట్టంతో వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చు. ఈ భూభారతి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుంది. దీనిని ప్రతిపక్షాలుపొగడకపోయినా రైతన్నలను దృష్టిలో పెట్టుకొని దుష్ప్రచారం చేయవద్దు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా ఎందరో ప్రముఖుల ఆలోచనలతో అక్షర రూపం దాల్చిన భూభారతి మరో వందేళ్లపాటు వర్ధిల్లుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

## రెండు సంవత్సరాల బదిలీల విధానాన్ని కొనసాగించండి

గారితో ఎక్సైజ్ ఉద్యోగుల సమస్యలను చర్చించారు. ఎక్సైజ్ శాఖలో ముఖ్యమైన (17) సమస్యలను గౌరవ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు ఇందులో ముఖ్యంగా సాధారణ బదిలీలు, పదోన్నతులు, సర్వీస్ రూల్స్ సవరణలు, విధి నిర్వహణలో ఉండి ప్రమాదానికి గురి అయిన వారికి స్టేట్ బ్యాంక్ వారితో అవగాహన ఒప్పందం చేసుకొని ప్రమాద భీమా కల్పించాలనే డిమాండ్లను చర్చించారు. ఈ సందర్భంగా గౌరవ కమిషనర్ బదిలీలు,పదోన్నతులు ఈ నెల ఆఖరు వరకు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇతర డిమాండ్స్ గౌరవ మంత్రితో, ముఖ్య కార్యదర్శితో చర్చించి పూర్తి చేస్తానని మా శాఖ ఉద్యోగుల సంక్షేమం కోసం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తానని భరోసా ఇచ్చారు.

## తెలంగాణ గ్రూప్-1నియామకాలకు బ్రేక్

- పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్

హైదరాబాద్,ఏప్రిల్17( వెలుతురు):




తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్-1 నియామక పక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్-1 నియామక పక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు- తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపి-కై-న అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ-జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికం రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

# జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం

తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీ-లో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇం-టె-ంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు- ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు-బడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు- నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ-కి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ-లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ-గా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ- రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

# సోనియా, రాహుల్‌లపై ఇడి ఛార్జ్‌షీటు

టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఆరోపించారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తెరలేపిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలని ధర్నా చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీసు ఎదుట ఇటీ- కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందుకే ధర్నా చేశామని అన్నారు. ఈ ధర్నాలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేపర్ అయిన నేషనల్ హెరాల్డ్ పేపరుకి రూ.90 కోట్లు రుణం ఇస్తే మనీలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. మనీలాండరింగ్ కేసు కక్ష్య సాధింపు చర్యలేనని చెప్పారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదని స్పష్టం చేశారు. మోదీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్‌ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. గాంధీ కుటు-ంబం ఏనాడూ కేసులకు భయపడింది లేదని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నవారు బీజేపీ పార్టీలో ఒక్కరూ లేరని చెప్పారు. మోదీకి కనువిప్పు కలిగేలా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని అభివర్ణించారు. దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ అని కొనియాడారు. రాహుల్ సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్ అని చెప్పారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోదీకి రాజకీయ మరణ శాసనం రాశారని ఆరోపించారు. బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ , సోనియా గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోదీ - అమిత్ షాకి అలవాటుగా మారిందని విమర్శలు చేశారు.

గుజరాత్‌లో ఏఐసీసీ సమావేశాలతో బీజేపీ నేతల్లో వణుకు మొదలైందని అన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు అసమానమైనవని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సంగారెడ్డి పోస్టాఫీస్ వద్ద టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు ధర్నా చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీటులో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ ధర్నాలో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీది క్షమించే గుణం.. మోదీ, అమిత్ షాలది కుట్ర గుణమని ఆరోపించారు. బీజేపీనీ అధికారంలోకి తెచ్చిన అద్వానీని ప్రధాన మంత్రిని ఎందుకు చేయలేదని అదే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ... మన్మోహన్ సింగ్‌ను ప్రధాన మంత్రిని చేశారని గుర్తుచేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు మోదీ, అమిత్ షాలకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని విమర్శించారు. స్వాతంత్ర్య సమరాన్ని ఉధృతం చేసేందుకు, ప్రజలను ఉద్యమానికి సమాయత్తం చేసేందుకు పుట్టిన పేపరే నేషనల్ హెరాల్డ్ అని జగ్గారెడ్డి గుర్తుచేశారు. నేషనల్ హెరాల్డ్ పెట్టినప్పుడు మోదీ, అమిత్ షాలు పుట్టనేలేదన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ నేతల పాత్ర లేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు

## బిజెపిని ఓడించడమే మా ప్రథమ లక్ష్యం

హైదరాబాద్,ఏప్రిల్17( వెలుతురు):

బీజేపీని ఓడగొట్టడమే మా లక్ష్యం అని కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చెప్పారు. నేషనల్ హెరాల్డ్ కేసు చార్జ్‌షీట్‌లో రాహుల్ గాంధీ, సోనియాగాంధీల పేర్లు చేర్చడంపై కాంగ్రెస్ శ్రేణులు అగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ వెంకట్, మాజీ ఎంపీ విహెచ్‌తో పాటు- తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ తప్పుడు వ్యవహారాలపై పోరాటం చేస్తుందని ప్రకటించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోడీకి తగిన సందేశాన్ని పంపినట్లు ఆమె తెలిపారు. మోడీ సర్కార్ కక్షపూరిత రాజకీయాలు చేస్తూ, రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చింది. ఇప్పుడు దేశంలో ఆందోళన పరిస్థితి నెలకొంది. భవిష్యత్తు తరానికి మంచి జరుగుతుందో లేదో అనే భయం ప్రజల మదిలో పెరిగిందన్నారు. కుంభమేళా సందర్భంలో కూడా కుల వివక్ష చూపించారని మండిపడ్డారు. హిందూ రాష్ట్రంలో పేద గుడిసెలో నివసించే ప్రజలను చెత్త వేసేదగ్గర, డంపింగ్ యార్డ్ వద్ద ఉంచుతారు. ఈ సమయములో వారు హిందువులా కాకుండా మానవత్వాన్ని కోల్పోతారని ఆమె అన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడినప్పుడు, కేంద్రం వారిని ఈడీ కేసులతో వేధించడంతో పాటు విచారణలు పెట్టి హరితమైన పరిస్థితులను తయారు చేస్తుందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కులగణన , ఎస్సీ వర్గీకరణలాగా రాహుల్ గాంధీ దేశమంతటా ఇదే విధానం కోరుకుంటు-న్నారని ఆమె తెలిపారు. ఈ దేశంలో సమానత్వాన్ని, సామాజిక న్యాయం అందించాలంటే కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె అన్నారు. నేషనల్ హెరల్డ్, ఒక నాన్ ప్రాఫిట్ సంస్థగా, అవినీతి లావాదేవీలు జరపలేదని చెప్పడం వాస్తవమేనని, కానీ ఈడీ మాత్రం మనీలాండరింగ్ కేసులు ఎక్కించేసిందని ఆమె మండిపడ్డారు. ఇటు-వంటి పరిస్థితులు గతంలో కూడా ఉండే, అప్పట్లో ఇందిరా గాంధీ పోరాటం చేశారు. ఇప్పుడు మన వంతు అని ఆమె వ్యాఖ్యానించారు. ట్రంప్ నిర్ణయాలపై మోడీ ఎందుకు మౌనంగా ఉంటు-న్నారు? ఆయన ట్రంప్ స్నేహితుడే కదా. అయితే, ట్రంప్ నిర్ణయాలతో దేశానికి నష్టం జరుగుతుంటే మోడీ ఎందుకు మాట్లాడకుండానే ఉంటారు? అని ఆమె ప్రశ్నించారు. ధనికుడు అయినా, పేదుడు అయినా, వారి ఓటు- విలువ ఒక్కటే అని, సామాజిక న్యాయం అందరికీ సమానంగా అందాలంటే, కొత్త నినాదంతో ముందుకు సాగాలన్నారు అదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆమె తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా పోరాటమని ఆమె ఉద్ఘాటించారు.

## కాంగ్రెస్ నేతలను బిజెపి భయపడుతోంది

బ్రిటిష్ వారికే ఆ కుటుంబం భయపడలేదని.. మోడీకి రాహుల్ గాంధీ భయపడతారా..? అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతుందన్నారు. కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదని చెప్పారు. కుట్రలో భాగంగానే రాహుల్, సోనియా గాంధీలపై కేసు పెట్టారన్నారు. సంస్థను కాపాడేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టి విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. కేంద్రం తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టే వ్యవస్థ మారాలన్నారు. కార్పొరేట్ సంస్థలపై బీజేపీ ఆధారపడుతోందని భట్టి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్సీ అద్దంఇక దయాకర్ విమర్శించారు. బ్రిటిష్ వలస పాలకులకే వెనకడుగు వేయని కాంగ్రెస్ నాయకులు, మోడీకి భయపడతారని భావించడం బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ నేతలపై కుట్రలు పన్నుతున్న మోడీ, అమిత్ షాలపై ఆయన పెద్ద కేడీలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ టీ-పీసీసీ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన కుటుంబాన్ని ఈ రోజు కక్షపూరితంగా టార్గెట్ చేయడాన్ని అడ్డగొట్టాలని, ప్రజలు దీనిపై స్పందించాలని దయాకర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు సొంత ఇల్లు లేకపోయినా, దేశాన్ని త్యాగాలు చేస్తూ సేవ చేస్తున్నారు. అలాంటి వారి పై కుట్రలు చేస్తే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వాదులు ఒక్కటవుతారని హెచ్చరించారు. 2029లో బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో నుంచి గద్దె దించి తిప్పికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీపై జరుగుతున్న కుట్ర దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని రాజకీయంగా తొలగించాలన్న కుట్ర అని అభిప్రాయపడ్డారు. దేశంలో బీజేపీ విద్వేషాలను వ్యాపింపజేస్తుంటే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రేమను పంచుతున్నాడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని, అక్రమాలపై ప్రశ్నించే వారిని ఈడీ, ఐటీ-దాడులతో బెదిరించేందుకు ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని దయాకర్ హెచ్చరించారు.

## ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

కోరుకుంటున్నానని చెప్పారు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన కర్మ కానీ అవసరం కానీ తమకు లేదన్నారు. సీఎంకు దమ్ముంటే సెక్యూరిటీ- లేకుండా గ్రామాల్లోకి రావాలి..అపుడే జనం ఏమనుకుంటున్నారో తెలుస్తదన్నారు. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తున్నారని అన్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తే పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తదని హెచ్చరించారు. . వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,బిల్డర్లు తెలంగాణలోని సర్కార్ పట్ల అసంతృప్తిగా ఉన్నారని.. ప్రభుత్వాన్ని కూల్చాలంటూ తమకు సలహాలు ఇస్తున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే..దీనిపై కాంగ్రెస్ నేతలు గట్టిగానే కౌంటర్ ఇవ్వడంతో మళ్లీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చి తమకు ప్రభుత్వాన్ని కూల్చాలనే ఆలోచన లేదని అన్నారు. ఈ క్రమంలో గురువారం తెలంగాణ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. 'అధికార మదంతో విర్రవీగితే ప్రజాస్వామ్యంలో వారికి తావు లేదని అన్నారు. నిన్న సుప్రీంకోర్టులో వాదోపవాదాలు విన్న సగటు పౌరుడికి న్యాయస్థానాల పట్ల మరింత గౌరవం పెరిగింది' అంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు అధికారులను జైలుకు పంపినా తప్పు కాదు' అన్న వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, ఇది ప్రభుత్వానికి పెద్ద నింద అని పేర్కొన్నారు. అలాగే ఆత్మాభిమానమున్న ఏ సీఎం అయినా ఇలాంటి పరిణామాల అనంతరం రాజీనామా చేస్తారు. కానీ, రేవంత్ రెడ్డికి ఆత్మాభిమానమే లేదు అంటూ విమర్శించారు. ఈ వివాదంలో పర్యావరణ ప్రేమికుల విజయం సాధించారని కేటీ-ఆర్ అన్నారు. ఈ భూముల యాజమాన్యంపై స్పష్టత వచ్చే వరకూ కట్టడాలు నిర్మించకూడదు, లీజుకు ఇవ్వకూడదు అని సెంట్రల్ కమిటీ- చెప్పింది. ఇది మేము గత వారం చెప్పిన మాటలే అని పేర్కొన్నారు. ఇది ఉద్దేశ్యపూర్వక విధ్వంసమని, స్వతంత్ర విచారణ సంస్థల ద్వారా దీనిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. 'సీబీఐ, సీబీసీ లేదా సుప్రీంకోర్టు జడ్జీలతో విచారణ చేయించాలి. లేకుంటే మోడీ కూడా దీనిలో భాగం అనే అనుమానం ప్రజల్లో ఉత్పత్తి అవుతుంది అని హెచ్చరించారు. రోహిత్ వేముల ఘటన సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చారని గుర్తు చేసిన కేటీ-ఆర్, ఇప్పుడు మాత్రం రాహుల్ గాంధీ మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. 'ఎప్పుడు పిలిచినా వస్తానన్నవాడు ఇప్పుడు మొహం చాటేస్తున్నాడు అని విమర్శించారు. గత ఏప్రిల్‌లో ప్రధాని మోడీ తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఏడాది తర్వాత అదే మోడీ పర్యావరణం పాడవుతోంది అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలి. సెంట్రల్ కమిటీ చెరువుల గురించి స్పష్టంగా మాట్లాడింది. చెరువుల్ని తాకట్టు- పెడతారా అని ప్రశ్నించింది. బీజేపీకి చెందిన ఆఇ÷ఎ కూడా దీనిపై ఉద్యమం చేసిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇప్పటికే హెచ్చరికలు చేసింది. అయినప్పటికీ అత్యుత్సాహం చూపే అధికారులపై చర్యలు తీసుకోవాలని చూస్తున్నాం. అవసరమైతే మళ్లీ సుప్రీంకోర్టు వెళతాం అని ఆయన తెలిపారు. ఫార్ములా - ఈ కేసులో నేనే విధానపరమైన నిర్ణయం తీసుకున్నాను. అధికారులపై తప్పు తీయలేదని స్పష్టం చేశారు.

## గాంధీలది త్యాగాల కుటుంబం

హైదరాబాద్,ఏప్రిల్17( వెలుతురు):

దేశాభివృద్ధి కోసమే త్యాగం చేసిన గాంధీ కుటుంబం నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో కక్ష సాధింపులకు గురవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలర్పించి, దేశంలో ప్రజాస్వామికంగా పరిపాలన కొనసాగించిన కాంగ్రెస్ నాయకత్వం అవినీతికి పాల్పడదలుచుకుంటే వారి చేతిలో ఉన్న అధికారంతో గాంధీ కుటుంబం ఎక్కడో ఉండేదని అన్నారు. హైదరాబాద్ ఇడి కార్యాలయంముందు ధర్నాలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాజకీయంగా కాంగ్రెస్‌ను ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు నరేంద్రమోదీ పాల్పడుతున్నారని విమర్శించారు. తమ పార్టీ అగ్రనేతలు అడిగిన ప్రశ్నలకు మోదీ జవాబు చెప్పలేక కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచాలనే కుట్రతో ఇలాంటి వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ, ఈడీల మీద ఆధారపడే మోదీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. మిత్రపక్షాలకు సంబంధించిన నేతలు ఎంత అవినీతి చేసిన మాట్లాడకుండా, రాజకీయంగా ప్రత్యర్థులను కక్ష సాధింపు చేసే ధోరణి మంచిది కాదని హితవు పలికారు. దేశం మొత్తం గాంధీ కుటుంబానికి అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక చార్జిషీట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీని చేర్చడంపై కాంగ్రెస్ నేత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనకు పిలుపునిచ్చింది.

# టోక్యో మెట్రో స్టేషన్ ను సందర్శించిన సీఎం రేవంత్

- సీఎం రేవంత్ రెడ్డి ప్రతినిధి బృందం
- హైదరాబాద్ లో 2 వ దశ మెట్రో రైల్ ప్రణాళిక అమలు కు పరిశీలన
- టోక్యో లో 9 లైన్ల మెట్రో రైలు ప్రాజెక్టు ను పరిశీలన చేసిన సిఎం



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 17:**

జపాన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ప్రఖ్యాత టోక్యో మెట్రో (Tokyo Metro) ను సందర్శించింది. తొమ్మిది లైన్లతో సమర్థవంతంగా నిర్వహించబడుతున్న టోక్యో మెట్రో అత్యాధునిక కార్యాచరణ సామర్థ్యం, అధునాతన సాంకేతికతల వినియోగాన్ని తెలంగాణ బృందం పరిశీలించింది. స్థానిక ప్రయాణికులతో పాటు అంతర్జాతీయ పర్యాటకులకు అత్యంత సౌకర్యవంతమైన సేవలను అందిస్తున్న విధానాలను అధ్యయనం చేసింది. హైదరాబాద్ మెట్రో రైల్ (HMRL) రెండవ దశ విస్తరణకు సంబంధించిన ప్రణాళికలను రూపొందించే క్రమంలో, ప్రపంచ స్థాయి రవాణా వ్యవస్థను అధ్యయనం చేసే క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం టోక్యో మెట్రోను సందర్శించింది. ఈ కార్యక్రమంలో మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి,ఇతర ఉన్నతాధికారుల తో పాటు టోక్యో మెట్రో అధికారులు పాల్గొన్నారు,

# ఈడి కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ నిరసన ధర్నా

**ధర్నా లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్**

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 17:**

దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ పెరుగుతుందోని కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో ప్రజా సమస్యల పై పోరాటం చేస్తున్నప్పుడు బీజేపీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందనీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు,కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని వేధింపులకు గురి చేయడం ద్వారా ఆధైర్యపరిచే ప్రయత్నం చేస్తుందన్నారు,నరేంద్ర మోదీ,అమిత్ షా కాంగ్రెస్ పార్టీ చరిత్ర దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించి దేశ ఐక్యత సమగ్రత కోసం ఏ విధంగా పాటు పడ్డారో తెలిసిన ప్రతి భారత పౌరుడు గాంధీ కుటుంబానికి అండగా ఉంటున్నారు,గాంధీ కుటుంబం ఈ దేశం కోసం అనేక రకాల త్యాగాలతో పాటు ప్రాణ త్యాగం చేసిందనీ ఆయన గుర్తు చేశారు, ఇన్ని సంవత్సరాలు అధికారంలో ఉండి ఒకవేళ అవినీతి కి పాల్పడి ఉంటే వాళ్లు ఎక్కడ ఉంటుందే ,నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా భారత దేశ ఆస్తి ఆధాని అంబానీ కి అప్పగి స్తుంటే దానిని వ్యతిరేకించే రాహుల్ గాంధీ పై మోదీ కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారు,తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అనడం కంటే కేసీఆర్ ప్రతిపాదన మేరకు బీజేపీ అధ్యక్షుడు అయినా కిషన్ రెడ్డి చట్టాల గురించి మాట్లాడు తున్నారు, ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని గౌరవించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది మీరు మాకు నేర్పే అవసరం లేదు మేము విచారణకుఅడ్డుకుంటలేము విచారణకు మా నాయకులు హాజరవుతున్నారు,మీరు చేస్తున్న వేధింపులు దేశ ప్రజలకుచెప్పడానికి ధర్నాలు జరుగుతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు, బీఆర్ ఎస్ పార్టీ ప్రతిపాదించిన అధ్యక్షుడు బీఆర్ ఎస్ పార్టీ ఇద్దరు ట్యూనింగ్ చేసుకొని రాష్ట్ర కార్యక్రమాలను ఎలా అడ్డుకుంటు న్నారో ..దేశంలో కూడా రాహుల్ గాంధీ ని అడ్డుకోవాలని



ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు,ఇది ముమ్మాటికి జరగదు.. దేశ వ్యాప్తంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి,మోడీ జోడి ఈడి మోడీ బీజేపీ అనుబంధ సంస్థలుగా పని చేస్తున్నాయని విమర్శించారు,వారి మిత్రపక్షాలు ఎంత అవినీతి చేసిన చర్యలు ఉండవు,అనేక అవినీతికారులు బీజేపీ లో కలుస్తూ ప్రియాంక గాంధీ చెప్పినట్టు వాషింగ్ మెషీన్ లో వేసినట్టు పునీతులు అవుతున్నారు బీజేపీ చేస్తున్న రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా గాంధీ కుటుంబానికి తెలంగాణ కాంగ్రెస్ అండగా ఉంటుంది..దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ పెరుగుతుందో కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన సోనియా గాంధీ,రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో ప్రజా సమస్యల పై పోరాటం చేస్తున్నప్పుడు బీజేపీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని వేధింపులకు గురి చేయడం ద్వారా ఆధైర్యపరిచే ప్రయత్నం చేస్తుందినరేంద్ర మోదీ,అమిత్ షా కాంగ్రెస్ పార్టీ చరిత్ర దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించి దేశ ఐక్యత సమగ్రత కోసం ఏ విధంగా పాటు పడ్డారో తెలిసిన ప్రతి భారత పౌరుడు గాంధీ కుటుంబానికి అండగా ఉంటున్నారు,గాంధీ కుటుంబం ఈ దేశం కోసం అనేక రకాల త్యాగాలు చేసింది,ఇన్ని సంవత్సరాలు అధికారంలో ఉండి ఒకవేళ అవినీతి కి పాల్పడి ఉంటే వాళ్లు ఎక్కడ ఉంటుందే,నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా భారత దేశ ఆస్తి ఆధాని అంబానీ కి అప్పగిస్తుంటే దానిని వ్యతిరేకించే రాహుల్ గాంధీ పై మోదీ కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారు తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అనడం కంటే కేసీఆర్ ప్రతిపాదన మేరకు బీజేపీ అధ్యక్షుడు అయినా కిషన్ రెడ్డి చట్టాల గురించి మాట్లాడుతున్నారు,ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని గౌరవించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది మీరు మాకు నేర్పే అవసరం లేదు మేము విచారణకుఅడ్డుకుంటలేము విచారణకు మా నాయకులు హాజరవుతున్నారు,మీరు చేస్తున్న వేధింపులు దేశ ప్రజలకు చెప్పడానికి ధర్నాలు జరుగుతున్నాయి,బీఆర్ ఎస్ ప్రతిపాదించిన అధ్యక్షుడు brs పార్టీ ఇద్దరు ట్యూనింగ్ చేసుకొని రాష్ట్ర కార్యక్రమాలను ఎలా అడ్డుకుంటున్నారో ..దేశంలో కూడా రాహుల్ గాంధీ గారిని అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు,ఇది ముమ్మాటికి జరగదు.. దేశ వ్యాప్తంగా కార్యక్రమాలుజరుగుతున్నాయి,మోడీ జోడి ఈడి మోడీ బీజేపీ అనుబంధ సంస్థలుగా పని చేస్తున్నాయి,వారి మిత్రపక్షాలు ఎంత అవినీతి చేసిన చర్యలు ఉండవుఅనేక అవినీతికారులు బీజేపీ లో కలుస్తూ ప్రియాంక గాంధీ గారు చెప్పినట్టు వాషింగ్ మెషీన్ లో వేసినట్టు పునీతులు అవుతున్నారు బీజేపీ చేస్తున్న రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా గాంధీ కుటుంబానికి తెలంగాణ కాంగ్రెస్ అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,

# పంచాయతీ రాజ్ శాఖలోని కాంట్రాక్ట్ ఉద్యోగులకు శుభవార్త

## మంత్రి సీతక్క చొరవ తో 92 వేల మంది ఉద్యోగులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 17:**

మంత్రి సీతక్క చొరవతో సమయానికి జీతాలు పొందనున్న పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇది శుభవార్త గా చెప్పవచ్చు,రాష్ట్రంలో ఉన్న పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగులు మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (SERP) ఆధ్వర్యంలో పనిచేస్తున్న వారితో కలిపి 92,000 మందికి పైగా ఉద్యోగులకు ఈ సంవత్సరం మే నెల నుండి సాధారణ ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే గ్రీన్ ఛానల్ ద్వారా వారి వేతనాలు/జీతాలు అందుకోనున్నారు. 115 కోట్లకు పైగా నెలవారీ కేటాయింపుతో కూడిన ప్రతిపాదనకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. అధికారిక వర్గాల ప్రకారం, బహుళార్థసాధక కార్మికులు, గ్రామ పంచాయతీలు మరియు ఎంపీడీఓ కార్యాల యాలలో కంప్యూటర్ ఆపరేటర్లు, కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ పంచాయత్ కార్యదర్శులు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మరియు SERP ఉద్యోగులు వంటి వివిధ వర్గాల ఉద్యోగులు ప్రయోజనం పొందనున్నారు. గ్రీన్ ఛానల్ లేనప్పుడు, ఆలస్యంగా జీతాలు చెల్లించడం మూడు నుండి నాలుగు నెలల వరకు పొడిగించడం వల్ల ఉద్యోగులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొనేవారు. లబ్ధిదారులలో ఎక్కువ మంది బహుళార్థసాధక కార్మికులు, వీరి సంఖ్య 52,473, వీరిలో 22,011. మంది SERP ఉద్యోగులు ఉన్నారు. ఈ ఉద్యోగుల దుస్థితిని పరిగణనలోకి తీసుకున్న పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని కలిసి ఉద్యోగులకు సకాలంలో చెల్లింపులు జరిగేలాఒప్పించడంలో ఆమె కీలక పాత్రపోషించారు.దీంతో అ ఉద్యోగులలో ఆనందం వ్యక్తం అవుతోంది,అంతే కాకుండా మంత్రి సీతక్క కు వారు కృతజ్ఞతలను తెలియజేశారు,

# కంచె గచ్చబౌలి భూములను కాపాడాం

- బిఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా భూముల అమ్మకాలు
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ



**హైదరాబాద్,ఏప్రిల్17( వెలుతురు):** కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ అన్నారు. ప్రైవేటు వ్యక్తిపరం అవుతున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలా అప్పనంగా భూములను అమ్మడం జరగలేదని అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐ ఫేక్ వీడియోలు చూసి ప్రధాని మోదీ కూడా పొరపాటు–పడ్డారన్నారు. ఫేక్ వీడియోలు అని తెలిశాక.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎక్స్‌లో పెట్టిన వీడియోలు తొలగించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. గత భారాస ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించింది. కేటీ–ఆర్ తన అనుయాయులకు వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారు. ఎకరం రూ.100 కోట్లు– పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు. భారాస ప్రభుత్వానికి హైకోర్టు ఎన్నోసార్లు మొట్టికాయలు వేసిందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.



# సంపాదకీయం..

## గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి !

సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతే గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇవే డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్గా ఉన్న తమిళసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది. కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల్ర గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మహాదేవన్లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు. రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది. తమిళనాడు గవర్నర్ రవి తన నియామకం జరిగిన నాటినుంచీ ఇలాగే వ్యయహరించారు. ఒకసారి శాసనసభ బిల్లులను ఆమోదించిన తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానం కాలపరిమితిని కూడా నిర్దేశిరచింది. ఈ బిల్లులకు సంబంధించి గవర్నర్ తీసుకున్న చర్యలన్నీ రద్దవుతా యని, అసెంబ్లీ... గవర్నర్కు తిరిగి పంపిన తేదీ నుంచి ఈ బిల్లులన్నీ ఆమోదం పొందినట్లు- పరిగణించాలని సుప్రీం స్పష్టం చేసింది. అంతేకాదు, గవర్నర్ రవి చిత్తశుద్ధితో వ్యవహరించలేదని కోర్టు తప్పుబట్టింది. ప్రజలచే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల సలహా మేరకు గవర్నర్ వ్యవహరించాలని, రాష్ట్రాలను వీటో చేసే అధికారం రాజ్యాంగం వీరికి ఇవ్వలేదని కోర్టు పునరుద్ఘాటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావసరాలు, సంక్షేమం కోసం చట్టాలను రూపొందిస్తాయి. వాటిని నిరోధించే వైఖరి రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుపడటం గవర్నర్ పని కాదని ఎత్తిచూపుతూ...గవర్నర్ రవి అడ్డుకున్న పది బిల్లులను సుప్రీం ఆమోదించింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని సమర్థించే ఈ తీర్పు...అసెంబ్లీ హక్కులను హరించే గవర్నర్ల వైఖరికి ఒక హెచ్చరిక. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు చెంపపెట్టు లాంటిదని కడా చెప్పకతప్పదు. అంబేద్కర్ యంతికి ముందు వచ్చిన ఈ తీర్పు రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వారికి కనువిప్పుకావాలి. ఈ సందర్భంగా ఉటంకించిన సుప్రీంకోర్టు పాలకులకు గట్టిగానే చురకలు వేసింది. ఈ క్రమంలో వచ్చిన ఈ తీర్పుతో...అస్పష్టతకు తెరపడింది. బిల్లులపై సంతకం చేయడానికి రాజ్యాంగం నిర్దిష్ట సమయాన్ని పేర్కొనలేదని చేసే వాదనలకు సుప్రీంకోర్టు చెక్ పెట్టింది. ఈ తీర్పుతో అయినా గవర్నర్ వ్యవస్థ పనిలేదని గుర్తించాలి. దీనిని రద్దు చేసేందుకు అంతా ఉద్యమించాలి.

## కాశ్మీర్పై మరోమారు పాక్ ప్రేలాపనలు

- దానిని విస్మరించలేమన్న పాక్ ఆర్మీ చీఫ్



**న్యూఢిల్లీ,ఏప్రిల్17( వెలుతురు):**

భారత్ గతంలో చేసిన తప్పిదాల కారణంగా కాశీ÷-మర్ విషయంలో నేటికీ అనేక సవాళ్లు ఎదుర్కొంటోంది. అనేక సందర్భాల్లో పాక్ను కట్టిపడేసే అవకాశం వచ్చినా, బంగ్లా విముక్తి సమయంలో అవకాశం వచ్చినా చేజార్చుకుంది. ఆక్రమిత కాశ్మీర్ను ఆనాడే లాగేసుకుని ఉంటే ఇవాళ ఈ సమస్య ఉండేది కాదు. ఇవన్నీ మరచి పాక్ తన వక్రబుద్ధిని వదలుకోవడం లేదు. అంతర్జాతీయ వేదికలపై ఎన్ని సార్లు ఎదురుదెబ్బలు తాకినా పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదు. అదేపనిగా కాశ్మీర్ విషయంలో నానా గడ్డి కరుస్తోంది. జమ్మూకశ్మీర్ పేరు చెప్పి, భారత్ను నిందలపాలు చేయాలని పాకులాడి బోర్లా పడుతున్నా దాని వక్ర బుద్ధి మారడం లేదు. తాజాగా పాక్ ఆర్మీచీఫ్ అసిమ్ మునీర్ మళ్లీ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. అది తమ జీవనాడి అని, దానిని మర్చిపోలేమని వ్యాఖ్యానించారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. ఇస్లామాబాద్లో ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్లో మునీర్ మాట్లాడారు. విదేశాల్లో నివసిస్తోన్న పాకిస్థానీయులంతా దేశ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోకూడదు. మీరు మీ పిల్లలకు పాక్ స్టోరీ చెప్పాలి. హిందువులతో పోలిస్తే మనం భిన్నమని మన పూర్వీకులు భావించారు. మన సంస్కృతి, ఆచార సంప్రదాయాలు, ఆశయాలు భిన్నం. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం ఏర్పాటు- కోసం మన పూర్వీకులు ఎంతో పోరాడారు. ఈ స్టోరీని తర్వాత తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్తో ఉన్న బంధం దృఢంగా ఉంటుందని మాట్లాడారు. ఉగ్రవాద కార్యకలాపాల వల్ల పాకిస్థాన్కు పెట్టుబడులు రాకపోవచ్చని చాలామంది భయపడుతున్నారు. ఉగ్రవాదులు దేశ భవిష్యత్తును హరించగలరని మీరు భావిస్తున్నారా..?అంటూ భారత సైన్యాన్ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. పాక్కు బలోచిస్థాన్ గర్వకారణమన్నారు. అలాగే కశ్మీర్ గురించి మాట్లాడు తూ.. ఈ విషయంలో మా వైఖరి స్పష్టం. కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం అంటూ బీరాలు పలికారు. దీనిపై తరచూ పాక్ ఇదే విధంగా మాట్లాడుతోంది. నిజంగానే ఆక్రమిత కాశ్మీర్ గురించి మనం పోరాటం చేస్తే తప్ప ఇది సమసి పోయేలా లేదు. పాక్ను ఎండగట్టాలంటే ఆక్రమిత కాశ్మీర్ గురించి పోరాడాలి. అప్పుడే పాక్ను కంట్రోల్ చేయగలమని గుర్తించాలి.

## 17న ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం

- రక్తం గడ్డకట్టక పోవడం కూడా ఓ రకం వ్యాధే




**న్యూఢిల్లీ,ఏప్రిల్17( వెలుతురు):**

ఏటా ఏప్రిల్ 17న ప్రపంచ హిమోఫిలియా దినోత్సవ జరుపుకుంటారు. .హిమోఫిలియా వ్యాధి మరియు ఇతర రక్తస్రావ లోపాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం... ఏప్రిల్ 17 నే ఎందుకు వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హిమోఫిలియా ను స్థాపించిన ఫ్రాంక్ ష్నాబెల్ ఏప్రిల్ 17 న జన్మించాడు.ఈయన జ్ఞాపకార్థం ఈయన పుట్టినరోజైన ఏప్రిల్ 17 ను ప్రపంచ హిమోఫిలియా దినోత్సవంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంది. హిమోఫిలియా అంటే.. మనిషికి గాయం అయినప్పుడు రక్తం కారుతుంది. అయితే, కొంతసేపటి తరువాత రక్తం గడ్డకట్టుతుంది. రక్తం గడ్డకట్టకుండా, రక్తం కారడాన్ని హిమోఫిలియా అంటారు. హిమోఫిలియాను ప్రధానంగా రెండు రకాలుగా విభజించుకోవచ్చు. హిమోఫిలియా ఎ రకంలో ఫ్యాక్టర్ 8 లోపం, బి రకంలో ఫ్యాక్టర్ 9 లోపం కనబడుతుంది. దాదాపు 90శాతం మందిలో ఎ రకమే కనబడుతుంది. మరో 9 శాతం మందిలో బి రకం, మిగతా ఒక శాతం మందిలో ఫ్యాక్టర్ 11, 5 లోపం వంటి ఇతరత్రా రకాల హిమోఫిలియా కనబడుతుంది. 70 శాతం వంశపారంపర్యంగానూ, 30 శాతం ఆకస్మిక జన్యు మార్పిడి కారణంగా, పుట్టుకతో వచ్చే ఈ వ్యాధి వలన వ్యాధిగ్రస్తులు ఏటా పెరుగుతున్నారని సర్వేలు చెబుతున్నాయి.ఎక్కువ శాతం మగపిల్లల్లోనే ఈ వ్యాధి ఉంటుంది. ప్రతి పదివేల మందిలో ఒకరికి ఈ వ్యాధి ఉంటుంది. వ్యాధిని గుర్తించడం ఎలా.. రక్తం గడ్డకట్టకపోవడం ఈ వ్యాధి ప్రధాన లక్షణం.శరీరంలో గాయాలు అయినప్పుడు, ఏదైనా శస్త్ర చికిత్స జరిగినప్పుడు, ప్రమాదాలు జరిగినపుడు రక్తం గడ్డకట్టకుండా నిరంతరంగా రక్తం స్రవించడం, గాయాలు మానకపోవడం, ముక్కు నుండి రక్తం కారడం, చిగుళ్ళు, మల, మూత్రం ద్వారా రక్తం స్రవించడం. సమస్య తీవ్రంగా ఉన్నవారిలో ఇంజెక్షన్ తీసుకున్న చోట పెద్దగా ఉబ్బటం, అక్కడక్కడా చర్మం నల్లగా కమిలినట్టు కనిపించటం వంటివీ వేధిస్తుంటాయి. కొందరికి ఎలాంటి కారణం లేకుండానే ఉన్నట్టుండి ఒంట్లోనూ రక్తస్రావం కావొచ్చు. ఇలా కండరాల్లోకి, కీళ్లలోకి రక్తస్రావం కావటం వల్ల తీవ్రమైన నొప్పి, వాపుతో పిల్లలు విలవిల్లాడిపోతారు. తరచుగా రక్తస్రావమైతే కీళ్లు పెద్దగా ఉబ్బి, ఆకారం మారిపోవచ్చు. ఈ అవకరం శాశ్వతంగానూ ఉండిపోతుంది. కాబట్టి దీనిపై అవగాహన కలిగి ఉండటం అవసరం. గాయం నుంచి స్రవిస్తున్న రక్తం ఎంతకీ గడ్డకట్టకపోతే, ఐసు గడ్డను గాయంపై పూసి, తక్షణమే వైద్యుడిని సంప్రదించాల్సి ఉంటుంది.

## ముందే వస్తానని...డుమ్మా కొట్టిన విజయసాయి

- సిట్ విచారణకు రాలేనంటూ సమాచారం
- మళ్లీ ఎప్పుడు వచ్చేది చెప్పని మాజీ ఎంపి

**విజయవాడ,ఏప్రిల్17( వెలుతురు):**



వైసీపీ హయాంలో మద్యం కుంభకోణం కేసులో సిట్ విచారణకు మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి గైర్హాజరయ్యారు. వివిధ కారణాల వల్ల ఈరోజు విచారణకు రాలేకపోతున్నట్లు- సిట్కు సమాచారం పంపారు. ఎప్పుడు వస్తానో మళ్లీ సమాచారం ఇస్తానని సిట్ అధికారులకు కబురు పంపించారు. ఈ కేసుకు సంబంధించి 18న విచారణకు రావాల్సిందిగా విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయని అందుకే ఒకరోజు ముందుగానే అంటే గురువారమే విచారణకు వస్తానని సిట్ అధికారులకు సాయిరెడ్డి సమాచారం ఇచ్చారు. అందుకు సిట్ అధికారులు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ఇప్పుడు రాలేనని, మళ్లీ మరోసారి వస్తానని విజయసారెడ్డి చెప్పడం పోలీసులను అవాక్కయ్యేలా చేసింది. గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణంలో వేల కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకున్నారని నిర్ధారణ అయ్యింది. దీనిపై విచారణ జరిపిన సిట్.. పలు ఆధారాలను కూడా సేకరించింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం మొత్తానికి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సూత్రధారి అని, ఆయన కనుసన్నల్లోనే మద్యం కుంభకోణం నడిచిందని నిర్ధారించారు. అయితే ఇప్పటికే మూడు సార్లు విచారణకు రావాల్సిందిగా కసిరెడ్డికి సిట్ నోటీ-సులు జారీ చేసింది. అయితే మూడు సార్లు కూడా విచారణకు డుమ్మా కొట్టారు. అంతేకాకుండా కసిరెడ్డి ఫోన్లు కూడా స్విచ్ఆఫ్ చేసిన పరిస్థితి. ఆయన కుటు-ంబసభ్యులను కలిసి నోటీసులు ఇచ్చారు. అలాగే కసిరెడ్డి తండ్రికి నోటీ-సులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి శుక్రవారం విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసులు ఇచ్చారు. అయితే మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో న్యాయవాదిని అనుమతించాలని, వీడియో రికార్డింగ్ చేసేలా ఆదేశించాలని పిటిషన్లో కోరారు. మిథున్ రెడ్డి వేసిన పిటిషన్పై ఈరోజు విచారణకు వచ్చే అవకాశం ఉంది. కాగా.. మిథున్ రెడ్డితో కలిసి విజయసాయిరెడ్డిని విచారించాలని భావించిన సిట్.. విచారణకు రావాల్సిందిగా సాయిరెడ్డికి నోటీ-సులు ఇచ్చారు. గతంలో కాకినాడ పోర్ట్ వ్యవహారానికి సంబంధించి సీఐడీ విచారణకు హాజరైన సమయంలో మొత్తం మద్యం కుంభకోణంపై మీడియా అడిగిన ప్రశ్నకు సాయిరెడ్డి సంచలనంగా వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం అంతా కసిరెడ్డి కనుసన్నల్లోనే నడిచిందని, దానికి సంబంధించి ఎలాంటి సమాచారం కావాలన్నా అధికారులకు తాను అందిస్తానని గతంలో ప్రకటించారు. ఈ నేపథ్యంలో సాయిరెడ్డికి నోటీ-సులు ఇచ్చిన సిట్ అధికారులు.. విచారణకు వచ్చి తన వద్ద ఉన్న వివరాలు ఇవ్వాల్సిందిగా కోరారు. కొన్ని కారణాల వల్ల ముందు రోజే వస్తారని సమాచారం పంపారు మాజీ ఎంపీ. దీంతో ఈరోజు ఉదయమే విజయవాడ సీపీ కార్యాలయంలో ఉన్న సిట్ కార్యాలయంలో సిట్ బృందం చేరుకుంది. సీపీ కార్యాలయం బయట కూడా భారీ భద్రతను ఏర్పాటు-చేశారు. అయితే మధ్యాహ్నం 12 అయినప్పటికీ సాయిరెడ్డి విచారణకు రాలేదు. కొన్ని కారణాల వల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని, మళ్లీ ఎప్పుడు వచ్చేది సమాచారం అందిస్తానని సిట్ అధికారులకు కబురు పంపారు. విజయసాయిరెడ్డి వ్యవహారంతో సిట్ అధికారులు అవా-కై-÷-కన పరిస్థితి. ముందు రోజే వస్తానని స్వయంగా సమాచారం ఇచ్చి.. మధ్యాహ్నం వరకు కూడా ఎదురు చూసేలా చేసి మరి ఇప్పుడు మళ్లీ రాలేకపోతున్నట్లు- సమాచారం పంపడంపై పోలీసులు ఆరా తీస్తున్న పరిస్థితి

## కడియం లక్ష్యంగా బిఆర్ఎస్ విమర్శలు


- పరస్పర విమర్శలతో రాజకీయ కాక



**జనగామ,ఏప్రిల్17( వెలుతురు):**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయం వేడెక్కింది. నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. కడియం కాంగ్రెస్లో చేరడంతో బిఆర్ఎస్ నేతలు విమ్మలకు పదను పెడుతున్నారు. ప్రధానింగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యలు అదేపనిగా విమర్శలు చేయడం, దానికి ధీటుగా కడియం శ్రీరి ఎదురదాడికి దిగడంతో రాజకీయం రక్తి కడుతోంది. ఇంతకాలం వరకూ భాయ్ భాయ్ అంటూ తిరిగిన నేతలు.. ఒక్కసారిగా మెడలో కండువా మారడంతో బద్ద శత్రువులైపోయారు. మొన్నటి వరకూ కలుపుగోలుగా తిరిగిన నేతలు మాటల దాడి చేసుకుంటున్నారు. వరంగల్ ఎంపీ సీటు విషయంలో పార్టీ మారిన కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. ఈ క్రమంలో కడియం శ్రీహరికి డాక్టర్ రాజయ్య సవాల్ విసిరారు. స్టేషన్ఘన్పూర్లో అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. త్వరలో కడియం విదేశీ ఆస్తుల వివరాలు బయటపెడతానన్నారు. కడియంపై మాజీ మంత్రి దయాకర్ రావు సెటైర్లు వేశారు. కడియం జీవిత చరిత్ర మొత్తం తన చేతిలో ఉందన్నారు. టైం వచ్చిన రోజు బయటపెడతాన్నారు. కడియం శ్రీహరి వల్ల కాంగ్రెస్కి త్వరలో పెనుప్రమాదం పొంచి ఉందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. 2, 3 నెలల్లో స్టేషన్ఘన్పూర్కు ఉప ఎన్నికలు వస్తాయంటున్నారు. సుప్రీం తీర్పుతో కడియంకు కూడా నోటీసులు వస్తాయన్నారు. ఆయన మాజీ కాక తప్పదని అంటున్నారు. అయితే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి, రాజయ్యపై మండిపడ్డారు కడియంశ్రీహరి. లిఫ్ట్ ఇరిగేషన్లో పల్లా లంచాలు తీసుకుంటే.. దళితబంధులో రాజయ్య లంచాలు తీసుకున్నారని ఆరోపించారు కడియం. వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ వర్సెస్ కడియం అన్నట్లుగా మారింది రాజీయం. కడియం టార్గెట్గా బీఆర్ఎస్ నేతలు ప్రచారం మొదలెట్టారు. ఈవిమర్శల దాడి ముందుముందు ఇంకెత వరకూ వెళ్తోందో చూడాలి.

## నేడు ప్రపంచ వారసత్వ దినోత్సవం




**హైదరాబాద్,ఏప్రిల్17( వెలుతురు):**

ఏటా ఏప్రిల్ 18న ప్రపంచ వారతస్వ దినోత్సవాలు జరుపుకుంటున్నాం. పురాతన కట్టడాల పరిరక్షణ కోసం ఏటా ఏప్రిల్ 18వ తేదీన వారసత్వ కట్టడాల పరిరక్షణ, వారసత్వ కట్టడాలను రక్షించుకోవాలని అవగాహన, ప్రచారం కోసం 1982లో మొదట ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ మోనుమెంట్స్ అండ్ సైట్స్ (ఐకోమస్) ప్రారంభించగా, దాన్ని యునెస్కో 1983లో గుర్తించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కట్టడాల్లో ఉత్సవాలను నిర్వహిస్తోంది. గతంలో రామప్ప నిర్మించి 800 ఏళ్లు పూర్తి చేసుకున్న సమయంలో ఆల యంలో ఉత్సవాలు నిర్వహించగా యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా ప్రకటించిన తర్వాత రామప్పతోపాటు దేశంలోని 40 ప్రపంచ వారసత్వ కట్టడాల్లో వేడుకలు నిర్వహించారు. ఇక నుంచి ఏటా రామప్పలో ఉత్సవాలు జరుగనున్నాయని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ వారసత్వ దినోత్సవం రోజున అంతర్జాతీయ పురాతన కట్టడాలు, స్థలాల పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి వారసత్వ సంపద ప్రాధాన్యతను తెలియజేసేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 800 ప్రపంచ స్థాయి పురాతన కట్టడాలు, స్థలాలను గుర్తించి వాటిని పరిరక్షిస్తున్నారు.ఆదేశిక సూత్రాల్లోని వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా 1984, జనవరి 27న అప్పటి భారతదేశ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ -ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు-చేసింది. ఈ ఇంటాక్ సంస్థకు దేశవ్యాప్తంగా 190 చాప్టర్లు ఉన్నాయి. దీనికితోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

## శంకర్పల్లి బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి దళిత రత్న అవార్డు గ్రహీత రాములు కి ఘన సన్మానం





**శంకర్పల్లి వెలుతురు ఏప్రిల్ 17**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ వారిచే రాష్ట్రస్థాయిలో దళితరత్న అవార్డును శంకర్పల్లి మున్సిపల్ సింగపురం వార్డుకు చెందిన రాములుకి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శంకర్పల్లి బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు గ్రహీత అయినటువంటి రాములకి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ మృదు స్వభావి, స్నేహశీలి, సాంఘిక సామాజిక కార్యకర్త అయినటువంటి రాములు ఈ దళిత రత్న అవార్డుకు పూర్తి అర్హుడు అని కొనియాడారు. అటు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే సాంఘిక సామాజిక కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ ప్రజలకు సేవ చేయాలనే తత్పరత ఉన్నటువంటి వ్యక్తికి అవార్డు రావడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు 23 మేకలు మృతి



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంఘం మండలం కుప్పానగర్ లో పిడుగు పడి మేకల మృతి చెందాయి. మధ్యాహ్నం పూట ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షపు జల్లులకు చెట్టు కింద నిలబడిన మేకలపై భారీ శబ్దంతో పిడుగు పడడంతో బాలప్పకు చెందిన ఇరవై మూడు మేకలు మృతి చెందాయి. మరో చెట్టు కింద పశువుల కాపర్లు నిలబడడంతో వారికి ప్రాణాపాయం తప్పింది. పిడుగు పడి ఒక్కసారిగా 23 మేకలు మృతి చెందాయని మృతి చెందిన మేకల విలువ సుమారు 3 లక్షలకు పైగా ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు బాలప్ప విజ్ఞప్తి చేస్తున్నాడు. పిడుగు పడి మృతి చెందిన మేకలను అధికారులు సందర్శించి వివరాలు నమోదు చేసుకున్నారు.

## వ్యక్తి అదృశ్యం... మిస్సింగ్ కేసు నమోదు..

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:**



జాడీ మల్కాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యం అయినట్టు జహీరాబాద్ రూరల్ ఎస్ ఐ ప్రసాద్ రావు గురువారం ఉదయం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం...జాడీ మల్కాపూర్ గ్రామానికి చెందిన బల్లెపు సంగయ్య (34) ఏప్రిల్ 1న తిరుపతి కి వెళ్లుతానని వెళ్ళి ఇంతవరకు ఇంటికి రాలేదని, బంధువుల వద్ద విచారించిన అతని జాడ తెలియలేదు. గతంలో కూడా రెండు మూడుసార్లు ఇలాగే తిరుపతి వెళ్తానని వెళ్లి వచ్చినాడు. ఈసారి ఇంకా రాకపోయేసరికి అతని భార్య బల్లెపు స్వప్న ఫిర్యాదు మేరకు అతనిపై మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఫొటోలోని వ్యక్తి వివరాలు ఎవరికైనా తెలిసిచో 8712656764, 8712661847 నంబర్లపై తెలియజేయగలరని వారు కోరారు.

## దళారుల వద్దకు వెళ్లి రైతులు మోసపోవద్దు

- డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్...



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం ఏడాకులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో మార్కుఫెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జొన్నల మద్దతు ధర క్వింటాలు రూ. 3371 లు ప్రకటించిందన్నారు. రైతులు దళారుల వద్దకు తీసుకోనిపోయి మోసపోకుండా జొన్నాలను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ఇట్టి అవకశాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు లబ్ది పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంతమ్మ, గ్రామ మాజీ రైతు బంధు అధ్యక్షులు ప్రభు పటేల్, గ్రామ మాజీ సర్పంచ్ ప్రభుపటేల్, సొసైటీ డైరెక్టర్లు అనాంత్ రామ్ గౌడ్, శ్రీనివాస్, అసిస్టెంట్ రిజిస్టర్ జహీరాబాద్ సర్కిల్ పోమసింగ్, అగ్రికల్చరల్ ఏఈఓ వేద మేడం, రైతులు సంగారెడ్డి, బద్రి వెంకట్, నర్సిములు, బీరప్ప, నర్సిములు, విట్టల్, పండరి, శివకుమార్, సొసైటీ సీఈఓ శ్రీశైలం, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పేదలకు విద్యా,వైద్యం ముఖ్యం

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**వెలుతురు, హయత్ నగర్,ఏప్రిల్ 17:**



మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్ పేయ్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హయత్ నగర్ డివిజన్ లో బిజెపి అధ్యక్షులు గంగాని శ్రీను ఆధ్వర్యం లో హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ ప్రభుత్వ పాఠశాలల పట్ల మరియు ప్రభుత్వ హాస్పిటల్ల పట్ల పూర్తిగా నిర్లక్ష్యత వహిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో ఎక్కడ చూసినా చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన మరియు విపరీతమైన దోమలతో పిల్లలు అనారోగ్య బారిన పడుతున్నారని, హయత్ నగర్ లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియాలతో పాటు దాదాపు 1500 విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారని వారికి కనీస మౌలిక వస్తువులతో పాటు సరిపడా ఉపాధ్యాయులు మరియు సరిపడ తరగతి గదులు, టాయిలెట్స్ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు,పేదలకు కావాల్సింది మంచి విద్య, వైద్యం కానీ రాష్ట్ర ప్రభుత్వం విద్య ,వైద్యం పట్ల పూర్తి నిర్లక్ష్యత వహిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి నుంచైనా పేదలకు మంచి విద్య ,వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమం లో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి , జక్కిడి ప్రభాకర్ రెడ్డి ,మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను , జిల్లా నాయకులు ఉగాది ఎల్లప్ప , పారంద మహేష్ , జంజ్య నాయక్ , అధ్యక్షురాలు పార్వతి , డివిజన్ ప్రధాన కార్యదర్శిలు సంఘీ అశోక్, గోవింద చారి మరియు ఇతర నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## దేశం కోసం ప్రాణాలిచ్చే కుటుంబాన్ని కేసుల పేరుతో బెదిరిస్తున్న మోడీ...

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...

**కూకట్ పల్లి ఏప్రిల్ 17 వెలుతురు:**




ప్రతిపక్షాల గొంతును అణిచివేసేందుకు, లక్ష్యంగా చేసుకొని నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో కాంగ్రెస్ పార్టీ అఖిల భారత నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను చార్జి షీట్ లో చేర్చడాన్ని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. గురువారం టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈడీ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుందన్నారు. స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుందనీ తెలిపారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుందని ఇది పూర్తిగా బోగస్ ఛార్జ్ షీట్, బోగస్ కేసు అన్నారు. వాస్తవంగా 12 సంవత్సరాల నాటి కేసులో, ప్రభుత్వం 365వ రోజున ఎటువంటి ఆధారాలు లేనందున ఛార్జ్ షీట్ దాఖలు చేయాల్సి వచ్చిందని. ఆ కేసులో ప్రభుత్వం మనీ లాండరింగ్ అభియోగం మోపి అక్కడ ఒక్క పైసా కూడా మార్పిడి చేయబడలేదన్నారు. ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు, ఇవ్వలేదు, ఎవరికీ ప్రయోజనం చేకూర్చలేదు అనే కేసులో బిజెపి అవినీతి ఆరోపణలు చేస్తోందనీ పేర్కొన్నారు. ఒక్క ఆస్తి కూడా బదిలీ చేయబడలేదన్నారు. యంగ్ ఇండియన్ అనేది లాభాపేక్షలేని – సెక్షన్ 25 కంపెనీ, ఇది దాని వాటాదారులలో ఎవరికీ డివిడెండ్ లేదా జీతం చెల్లించదని నెహ్రూ జీ దేశం కోసం మూడు వార్తాపత్రికలను ప్రారంభించారు – నేషనల్ హెరాల్డ్, నవజీవన్, క్వామి ఆవాజ్. నెహ్రూజీ కాలంలో ప్రారంభమైన ఒక వార్తాపత్రిక క్రమంగా ఆర్థికంగా బలహీనపడింది, కాంగ్రెస్ దానిని తిరిగి తీసుకురావడానికి ప్రయత్నించింది, అందులో అవినీతి ఎక్కడ ఉంది అని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీ తప్ప మరే ఇతర పార్టీపైనా వారు ఎందుకు కేసులు పెట్టరు? బిజెపిలో చేరిన తర్వాత ఈడీ, సీబీఐ కేసులు నమోదైన వారికి ఏమైంది? ఎన్నికేసుల్లో ప్రాసిక్యూషన్ జరిగింది? దేశంలో ఎవరిపైన ఈడీ కేసులు ఉన్నాయో, వారు బీజేపీలో చేరిన వెంటనే వారి కేసులు మూసివేశారు. దీన్ని బట్టి చూస్తే ఈడీ ఒక చిలుక అని, అది బీజేపీ కోసం పనిచేస్తుందని తెలుస్తోంది. దేశం కోసం లెక్కలేనన్ని త్యాగాలు చేసిన కుటుంబంపై ఈడి చర్య తీసుకోవడం బిజెపి రాజకీయ ఎజెండా, ప్రతీకార స్ఫూర్తి కనిపిస్తుంది అన్నారు. అధికార మత్తులో ఉన్న మోడీ ప్రభుత్వం,ఈడి ద్వారా ప్రతిపక్షాలను భయపెట్టడానికి ప్రయత్నిస్తోందని పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా నిరాధారమైన కేసులు మోపుతూ వారిని వేధిస్తున్నారు అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోంది ఇది ఎల్లకాలం నడవదు కాంగ్రెస్ పార్టీ సైనికులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేద్దాం అని పిలుపునిచ్చారు.

## దుబ్బాక గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమం




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 17**

శుక్రవారం దుబ్బాక గ్రామంలో,ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా "మన ఊరి బడిలోనే మన పిల్లలను చేర్పించండి" "ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ– బడి ముద్దు" అని నినాదంతో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని మునిపంపుల కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి కరపత్రం ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల అందిస్తున్న సౌకర్యాల గురించి ఉపాధ్యాయుల గురించి తెలుపుతూ, పాఠశాల కార్యక్రమాలను గుర్తు చేస్తూ, ఊరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికి అందరూ కృషి చేయవలసిందిగా కోరినారు. పాఠశాల ప్రదానోపాధ్యాయులు కొలను లలిత, ఏ ఏ పిసి చైర్మన్ తుమ్మల పల్లవి మాట్లాడుతూ, గత సంవత్సరంలో ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలను తెలుపుతూ, ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలను సాధించే విధంగా కృషి చేయగలరని కోరినారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి. రేణుక, డి. ధనమ్మ, సిహెచ్ . రవి. అంగన్వాడి టీచర్ సరళ మరియు గ్రామ ప్రజలు యువతీ యువకులు పాల్గొన్నారు.ప్రధానోపాధ్యాయులు ప్రా. పా. దుబ్బాక మం. రామన్నపేట.

## సూర్యాపేటలో న్యాయవాదిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### ఐ.మామిడి వెంకట్ రెడ్డి లు జిల్లా అధ్యక్షులు డిమాండ్.

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 17**

నిన్న సూర్యపేట లో అడ్వకేట్ ఎం కిషోర్ పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, మామిడి వెంకట్ రెడ్డి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) యాదాద్రి జిల్లా అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది కేమ రామదాసులు డిమాండ్ చేశారు రామన్నపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, న్యాయవాదులపై రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నాయని దాడులను అరికట్టే విధంగా ప్రభుత్వం వెంటనే న్యాయవాద రక్షణ చట్టాన్ని తీసుకొని రావాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ దాడికి నిరసనగా సూర్యాపేట బార్ అసోసియేషన్, విధుల బహిష్కరణ మరియు వారు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని, వారు అన్నారు. న్యాయవాదులందరూ ఐక్యతగా ఉండి న్యాయవాద రక్షణ చట్టాన్ని సాధించుకోవాలని వారు అన్నారు .ఈ సమావేశంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య, యాదాసు యాదయ్య, గడ్డం నరసింహ, తదితరులు పాల్గొన్నారు



## బీఆర్ఎస్ పార్టీ సభకు దండుగా తరలిరావాలి

### - క్యామ మల్లేష్




**వెలుతురు,యాదాద్రిభువనగిరి జిల్లా, ఏప్రిల్ 17:**

భువనగిరి లోకసభ ,ఆలేరు నియోజకవర్గం లోని యాదగిరిగుట్ట మండల కేంద్రంలో బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య అధ్యక్షతన పార్టీ రజతోత్సవ సభ విజయ వంతంకోసం నిర్వహించిన సన్నాహక సమావేశం లో ముఖ్య అతిధిలుగా మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ,భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ లు హాజరయ్యారు,ఈ సందర్భంగా క్యామ మల్లేష్ మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ లో జరిగే పార్టీ సభకు ఆలేరు నియోజకవర్గం నుండి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కాలని పిలుపునిచ్చారు. ఈ సభకు హాజరయ్యే పార్టీ శ్రేణులను చూసి కాంగ్రెసొల్లా గుండెల్లో రైళ్లు పరుగెత్తాలని మల్లేష్ అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే భూడిద బిక్షమయ్య గౌడ్ ,కల్లూరి రామచంద్ర. రెడ్డి ,ఏమ్మడి రాంరెడ్డి ,మాజీ జడ్పీటీసీ తోటకూర అనురాధ మరియు గ్రామ,మండల పార్టీ నాయకులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 17 :**

మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి ముదిరాజు కులస్తులు తేదీ 10 – 05 – 2025 శనివారం రోజు జరిగే శ్రీ పెద్దమ్మ తల్లి కళ్యాణోత్సవం, సాయంత్రం అమ్మవారికి ఇంటింట నుండి ఊరేగింపుతో బోనాలు సమర్పించాలనే ఆహ్వాన పత్రిక ను గురువారం రోజున దేవాలయ ప్రాంగణంలో కుల పెద్దలు అందరి సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది .

# ఇద్దరు పిల్లలను నరికి చంపిన తల్లి

## అనంతరం భవనం పైనుంచి దూకి తల్లి మృతి

## జీడిమెట్ల లో జరిగిన దారుణ సంఘటన

## - పోలీసుల విచారణ





**వెలుతురు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా,ఏప్రిల్ 17:** తన ఇద్దరు కొడుకులను దారుణంగా నరికి చంపింది ఓ కసాయి తల్లి. ఈ దారుణ సంఘటన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో చోటుచేసుకుంది. జీడిమెట్లలో నివసిస్తున్న ఓ మహిళ.ఏడు సంవత్సరాల లోపు వయసున్న తన ఇద్దరు కుమారులను కొడవలితో దారుణంగా నరికి చంపింది. అనంతరం భవనం పైనుంచి దూకి తల్లి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన జీడిమెట్ల లో స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. సమా చారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సంఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఈ ఘటనపై ఆరా తీసిన పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు ,పోలీసుల దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. గాజుల రామారం లోని బాలాజీ లే అవుట్ లో నివాసం ఉండే తేజ అనే మహిళ తన ఇద్దరు పిల్లల ను చంపి ఆమె భవనం పై నుంచి దూకి మృతి చెందిన సంఘటన పై పోలీసులు విచారణ జరిపి వివరాలు సేకరించారు,తేజ మానసిక పరిస్థితి బాగాలేక పోవడంతో ఆమె తన ఇద్దరు పిల్లలు హర్షిత్ రెడ్డి,ఆశిష్ రెడ్డి లను హత్య చేసినంతరం ఆమె కూడా భవనం పైనుంచి దూకి ఆత్మ హత్య చేసుకుందని పోలీస్ అధికారులు తెలిపారు, కాగా పోలీసులు దొరికిన సూసైడ్ లేఖ లో తన భర్త తో సైతం ఆమె కు గొడవలు ఉన్నాయని సూసైడ్ లేఖ ద్వారా తెలిసిందని పోలీస్ అధికారులు చెబుతున్నారు, అయితే ఈ ఘటనపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నారు,

# నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలి

- రైతులను నట్టేట ముంచిన నూజివీడు సీడ్స్
- నూజివీడు సీడ్స్ యాజమాన్యంపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి
- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్







**వనపర్తి జిల్లా వెలుతురు ఏప్రిల్ 17:** నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మదనాపూర్ మండలం గోపన్ పేట గ్రామంలో నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులతో మాట్లాడి, ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ యాజమాన్యం ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా రైతులను నమ్మించి నకిలీ సీడ్స్ వ్యాపారం చేస్తుందన్నారు. అలంపూర్ నియోజకవర్గం, మారు మునగాల గ్రామానికి చెందిన లక్ష్మీకాంత రెడ్డి అనే ఏజెంట్ ఎకరానికి 40 బస్తాల దిగుబడి వస్తుందని నమ్మబలికి రైతులకు నకిలీ సీడ్స్ ఇచ్చారని, తీరా పంట చూస్తే ఎకరానికి 10 నుంచి 20 బస్తాలకు మించడం లేదన్నారు.. ఆరుగాలం కష్టపడి తిండితినక, నిద్రలేక వ్యవసాయం చేస్తున్న రైతులకు నకిలీ విత్తనాలు పంపిణీ చేసి రైతులను తీవ్ర అప్పులపాలు చేసిన నూజివీడు కంపెనీపై కఠినచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు గారికి, ఎస్పీ గారికి విజ్ఞప్తి చేశారు. మాకు విత్తనాలు విక్రయించిన ఏజెంట్ ఫోన్ ఎత్తడం లేదని, ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, తమకు ఎలాగైనా న్యాయం జరిగేలా చూడాలని స్థానిక రైతులు రాచాలతో మొరపెట్టుకున్నారు. వెంటనే ఏజెంటుకు ఫోన్ చేస్తే ఎత్తకపోవడంతో హెడ్ ఆఫీస్ కు ఫోన్ చేయగా అతడు నిర్లక్ష్య సమాధానం ఇవ్వడంతో అతడిపై రాచాల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సాగుకు సరిపడా విత్తనాలు సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, రైతులు కొండన్న, ఆంజనేయులు, వెంకటేష్, విష్ణు గౌడ్, మహమూద, వెంకటన్న, దాసరి కొండన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం

## - రంగారెడ్డి జిల్లా డిఏంహెచ్ఓ

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 17:** ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం సందర్భంగా గురువారం నాడు రంగారెడ్డి జిల్లా డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. బి .వెంకటేశ్వరరావు వైద్య సిబ్బంది నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు,అందరికీ యాక్సెస్ ,మహిళలు మరియు బాలికలకు కూడా రక్తస్రావం అనే థీమ్‌ను హైలైట్ చేశారు. జన్యు పరివర్తన వల్ల రక్తంగడ్డకట్టకుండా నిరోధించే జన్యు రక్తస్రావం రుగ్మతల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి సరూర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు,ఈ ర్యాలీ కార్యక్రమంలో ఉప డీఎంహెచ్ ఓ డాక్టర్ గీత, పి ఓ అర్బన్ హెల్త్ డాక్టర్ వినోద్, డీపీఓ ఎన్ హెచ్ అక్రమ్,పి హెచ్ సీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ అర్చన, డాక్టర్ వెంకట్ రమణ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంసిబ్బంది పాల్గొన్నారు.












# పద్మశాలి సామల వీరభద్రం కుటుంబానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ పరామర్శ

## వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి 1 క్వింటా బియ్యం అందచేత

**కేసముద్రం వెలుతురు ఏప్రిల్ 17:** కేసముద్రం మున్సిపాలిటీ స్టేషన్ కు చెందిన సామల వీరభద్రం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలిసిన వెంటనే సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి 1 క్వింటా బియ్యాన్ని అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు వీరభద్రం తమ్ముడు సూరయ్య,వీరభద్రం భార్య ఉపేంద్ర, కుమార్తెలు జమున,ఉమా,కళ్యాణి, మమత,సమత లను పరామర్శించి,ఓదార్చి వారికి మా నుండి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ నుండి ఎవరి ఇంటిలోనైనా సరే విషాదం నెలకొన్న,అట్టి విషయాన్ని తనకు తెలిపిన వెంటనే స్పందించి తను అందజేస్తున్న సహాయ సహకారాలు మృతుల కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తున్నాయని పలువురు గ్రామస్తులు చెప్పుకొచ్చారు.. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నరసయ్య, మాజీ వార్డు సభ్యురాలు వనపర్తి లలిత, రాజా నాయక్, వెంకటమ్మ, సౌజన్య,సంగీత, సదానందం,మదన్,ధనమ్మ, ప్రవీణ్,మహేష్,మల్లేష్, పుష్ప,ప్రతిభ,నితిన్, కృష్ణ,రాము తదితరులు పాల్గొన్నారు..



# వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ని సన్మానించిన తంగడపల్లి యువకులు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 17 :** పట్టణ పరిధి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి లను శాలువా, పూలమాలతో తంగడపల్లి యువకులు ఘనంగా సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ ఆలే నాగరాజు, మాజీ వార్డు సభ్యులు గట్టు మొగలయ్య, జేట్ట ముత్యం, చికూరి సాయిరాం, అరిగే చిన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు .

# వరదయ్య కాలనీ లో సీసీ రోడ్లు పరిశీలించిన కార్పొరేటర్



**వెలుతురు, హయత్ నగర్,ఏప్రిల్ 17:** హయత్ నగర్ డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను గురు వారం నాడు స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు,హయత్ నగర్ డివిజన్ వరదయ్య కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిసి రోడ్ లెవెల్స్ సరి చూసుకుంటూ నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు, ఈ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు,

# నిజామాబాద్ జిల్లాలో గ్రామ అభివృద్ధి కమిటీల పై నిషేధం విధించాలి.

## - జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:** నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్లరాంపురం గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటి కులవృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న వారిపై పెత్తనం చెలాయిస్తూ విడిసికీ డబ్బులు ఇస్తే నే కల్లు అమ్మాలని హుకుం జారీ చేస్తూ తరచూ గౌడ కులస్తులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.శ్రీరామనవమి సందర్భంగా కుంకుమార్చన కార్యక్రమానికి గౌడ ఆడబిడ్డలు మందిరానికి వెళ్తే మీరు లోపలికి రావద్దని, ఇది గ్రామ అభివృద్ధి కమిటీ ఆదేశాలని ఆడబిడ్డలను మందిరం నుండి పూజారి పంపించడం ఇది సమాజానికి సిగ్గుచేటు అన్ని మండిపడ్డారు. అంతేగాకుండా ఈత వనాన్ని కూడా తగలబెట్టారని వాపోయారు.విడిసి పై పీడీ యాక్ట్ చట్టం తీసుకురావాలని వీడిసీ వ్యవస్థను రద్దు చేయాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.

# ఆపదలో ఉన్నవారికి ఆస్పత్రి ఖర్చులకు ఎంతో కొంత ఆర్థిక సహాయం

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:**



ఆపదలో ఉన్నవారికి ఆస్పత్రి ఖర్చులకు ఎంతో కొంత ఆర్థిక సాయం అందించేందుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్నామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంకు చెందిన 40 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంకు వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంచుతామని హామీ ఇచ్చిన ప్రకారం నెరవేర్చాలని అన్నారు. పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రిలలో వెళ్ళినప్పుడు పూర్తిస్థాయిలో చికిత్స అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పథకాల అమలులో లబ్ధిదారులు మధ్యవర్తుల మాటలను నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల ప్రవీణ్ కరుణాకర్ రెడ్డి. జోగు రవి. రఘుపతి. అశోక్ రెడ్డి. భీం సన్ రెడ్డి. రాజేష్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

# ఎమ్ఆర్ఓ ను కలిసిన వివిధ కులసంఘల నాయకులు



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:**
గురువారం రోజున మర్యాద పూర్వకంగా జహీరాబాద్ ఎమ్ అర్ ఓ ను కలిసిన వివిధ కులసంఘల నాయకులు.ఇట్టివల కోత్తగా వచ్చిన ఎమ్ ఆర్ ఓ దశరథ్ సార్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.వారిని కోత్తగా విధుల్లో వచ్చిన సందర్భంగా వారికి శాలువలతో మరియు పూలమాలలతో స్వాగతం పలకడం జరిగింది. ఈ కారిక్రమంలో బేడబుడగజంగం నాయకులు కొమారి శ్రీనివాస్,మాదినం శివప్రసాద్, హెూలియదాసరి సంఘం నాయకులు టేకమాట్ల గణేష్,సమాతసైనిక్ దల్ నాయకులు బాలరాజు, రవికుమార్ ,ప్యార్ల దశరథ్, ప్యార్ల చంద్రశేఖర్,తదితరులు ఈ కారిక్రమంలో పాల్గొన్ని శాలువలతో సన్మానించాడం జరిగింది.

# డివిజన్ లో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి

- కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:**
గురువారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మున్సిపల్ స్ట్రీట్ లైట్స్ ఎంటమాలజీ వెటర్నరీ మరియు ఇతర డిపార్ట్మెంట్ల ఆఫీసర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా హిమాయత్ నగర్ డివిజన్లో పెండింగ్ లో ఉన్న పనులను మరియు ఇతర సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి దానిని వెంటనే తీర్చేలా చూడాలని కు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎంసి మారుతి దివాకర్ హేమలత, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ప్రవీణ్ స్ట్రీట్ లైట్స్ డిపార్ట్మెంట్ సౌమ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

- **21,22 తేదీల్లో ఖారారైనట్లు వెల్లడి**



**న్యూఢిల్లీ,ఏప్రిల్17( వెలుతురు):**
కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యం యూఎస్‌లో పర్యటించనున్నారు. ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో రాహుల్‌గాంధీ యూఎస్ లో పర్యటిస్తారని ఖేడా తెలిపారు. ఈసందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారన్నారు. ఆ వర్సిటీ–లోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియా ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోను సమావేశమవుతారని వెల్లడించారు. ఇక, గతేడాది సెప్టెంబరులో రాహుల్ మూడ్రోజులు యూఎస్‌లో పర్యటించారు. ఈ పర్యటన సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాహుల్ రిజర్వేషన్లు, భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువు తీస్తున్నారని మండిపడింది.

## మోడీ పర్యటనతో ఏర్పాట్లలో ప్రభుత్వం

- **మే 2న పనుల పునఃప్రారంభానికి రానున్న ప్రధాని**



**అమరావతి,ఏప్రిల్17( వెలుతురు):**
రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించ నున్నారు. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీ–ని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు– చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ప్రముఖులు, ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని వెల్లడించారు.

# ఆదినారాయణపై ఫిర్యాదు

**కడప,ఏప్రిల్17( వెలుతురు):**
జమ్మలమడుగులో పారిశ్రామికవేత్తలపై కూటమి నేతల అరాచకం మరింత పెరిగిందిని, స్థానిక బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అనుచరుల దాదాగిరితారాస్థాయికి చేరిందని వైకాపా నేతలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదినారాయణరెడ్డి అరాచకంపై జిల్లా కలెక్టర్‌కు అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఫిర్యాదు చేసింది. వివరాల ప్రకారం.. జమ్మలమడుగులో అన్ని కాంట్రాక్టులు తమకే కావాలంటూ అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీకి కూటమి నేతలు అల్టిమేటం జారీ చేశారు. ఈ మేరకు స్థానిక బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అనుచరుల దాదాగిరి చేస్తున్నారు. ఫ్యాక్టరీకి సంబంధించిన ప్రతీ ఒక్క కాంట్రాక్టు తమకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో, ఇప్పటికే కాంట్రాక్టు నిర్వహిస్తున్న వారిని బయటకు పంపలేమని యాజమాన్యం స్పష్టం చేసింది. ఎమ్మెల్యే ఒత్తిడితో కొన్ని కాంట్రాక్టులు ఇచ్చినా ఆదినారాయణరెడ్డి వర్గం శాంతించలేదు. ఫ్యాక్టరీ ముడిసరుకు, సిమెంట్ ట్రాన్స్‌పోర్టు వాహనాలను అడ్డుకున్నారు.

# ఆక్రమిత కాశ్మీర్ నుంచి ఖాళీ చేయండి

- **పాక్‌కు అల్టిమేటమ్ ఇచ్చిన భారత్**

**న్యూఢిల్లీ,ఏప్రిల్17( వెలుతురు):**
కశ్మీర్ గురించి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం గట్టిగా జవాబు ఇచ్చింది. చట్టవిరుద్ధంగా ఆక్రమించిన కాశీ÷–మర్ భూభాగాన్ని ఖాళీ చేయడమే కశ్మీర్ తో దాయాదికి ఉన్న సంబంధమని స్పష్టం చేసింది. ముందుగా ఆక్రమిత కాశ్మీర్‌ను కాళీ చేయాలని డిమాండ్ చేసింది. విదేశీ భూభాగం జీవనాడి ఎలా అవుతుందని, కశ్మీర్ భారత భూభాగం, అంతర్భాగమని తేల్చిచెప్పింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడారు పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మాట్లాడుతూ.. కశ్మీర్ విషయంలో మా వైఖరి సరైనది. ఆ ప్రాంతం మా జీవనాడి. దానిని మేం మర్చిపోలేమని వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే భారత్ స్పందన వచ్చింది. ఈ అంశంలో మనదేశం ఎప్పటికప్పుడు తన వైఖరిని బలంగా వినిస్తోంది. కఆక్రమిత కాశ్మీర్ నుంచి పాక్ వెళ్లిపోవడమే ఇప్పుడున్న ప్రధాన డిమాండ్ అన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పొరుగుదేశం అక్కడ ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నడిపిస్తోందని ఆరోపించారు. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు. అందుకే ఆ ప్రాంతంలో ఉగ్రవాద వ్యాపారాన్ని సాగిస్తోందన్నారు. ఇటీవల ఐరాస వేదికగా భారత్ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితిలో శాంతి పరిరక్షణ సంస్కరణలపై జరుగుతున్న చర్చల్లో జమ్మూకశ్మీర్‌పై అనవసర ప్రస్తావన తీసుకొచ్చిన దాయాదికి న్యూఢిల్లీ గట్టిగా చురకలంటించింది. భారత కేంద్రపాలిత ప్రాంతమైన కశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధి మరోసారి అనవసర వ్యాఖ్యలు చేశారు. ఇలా పదేపదే ఈ అంశాన్ని లేవనెత్తడం వల్ల వారు చేసే చట్టవిరుద్ధ వాదనలు నిజమైపోవు. ఇలాంటి ప్రయత్నాలతో వారు ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరు. జమ్మూకశ్మీర్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. ఈ ప్రాంతం లోని కొంత భూభాగం ఇప్పటికీ పాక్ ఆక్రమణ లోనే ఉంది. దాన్ని ఖాళీ చేయాల్సిందేనని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ హితవు పలికారు. ప్రపంచ ఉగ్రవాద కేంద్రంగా పాకిస్థాన్ గడించిన ఖ్యాతి.. ఆ దేశం ఎంత ప్రయత్నించినా పోదు. ఉగ్రదాడులకు పాల్పడినవారిని ఆ దేశం ఇప్పటికీ కాపాడు తోంది. ముంబయి ఉగ్రదాడుల కుట్రదారు తహవ్వుర్ రాణా అప్పగింత ఆ విషయాన్ని పాక్‌కు గుర్తుచేస్తుందని అని జైస్వాల్ అన్నారు.

## ఎస్వీ గోశాలపై బురదజల్లే యత్నం

- **భూమన తీరుపై మండిపడ్డ టిడిపి ఎమ్మెల్యేలు**

**తిరుపతి,ఏప్రిల్17( వెలుతురు):**
ఎస్వీ గోశాలపై వైకాపా నేతల ఆరోపణలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు– ఉన్నాయని కూటమి నేతలు విమర్శించారు. వైకాపా హయాంలో తితిదేలో ఎన్నో అక్రమాలు జరిగాయన్నారు. తిరుపతిలోని ఎస్వీ గోశాలలో కూటమి ప్రజాప్రతినిధులు పర్యటించారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్‌రెడ్డి, తితిదే సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తదితరులు వెళ్లారు. గోశాలకు వెళ్తామని వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి.. మరోవైపు కూటమి నేతలు పరస్పరం సవాళ్లు విసురుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు కల్పించుకుని భారీ సంఖ్యలో కార్యకర్తలు లేకుండా కేవలం గన్‌మెన్లు, వ్యక్తిగత భద్రతా సిబ్బందితోనే వెళ్లాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలో కూటమి నేతలు అక్కడికి వెళ్లారు. మరోవైపు భూమన కరుణాకర్‌రెడ్డి పెద్ద ఎత్తున వైకాపా కార్యకర్తలతో బయల్దేరడంతో ఇంటివద్దే ఆయన్ను పోలీసులు అడ్డుకున్నారు. ఎస్వీ గోశాలపై కూటమి నేతలు, వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పరస్పర సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గురువారం ఉదయం గోశాల వద్దకు కూటమి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఆరణి శ్రీనివాసులతో పాటు– తితిదే సభ్యుడు భాను ప్రకాశ్‌రెడ్డి తదితరులు వెళ్లారు.అనంతరం అక్కడి నుంచే భూమన కరుణాకర్‌రెడ్డికి వారు ఫోన్ చేశారు. అసత్య ఆరోపణలు చేయడం కాదని.. క్షేత్రస్థాయికి రావాలని కోరారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, కలికిరి మురళీమోహన్ భూమనకు ఫోన్ చేశారు. పోలీసులు సూచనల మేరకు ఐదుగురితో రావాలని ఆయన్ను కోరారు. ఎమ్మెల్యేల ఫోన్ నేపథ్యంలో గోశాలకు వస్తానని భూమన తెలిపారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు.

# వక్ఫ్ చట్టంలో తప్పులుంటే చెప్పండి

### వెంటనే రాజీనామా చేస్తానన్న జగదాంబికా పాల్

**న్యూఢిల్లీ,ఏప్రిల్17( వెలుతురు):**
వక్ఫ్ (సవర) చట్టం–2025 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన 72 పిటిషన్లపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా వక్ఫ్‌పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా.. న్యాయస్థానం అందుకు అంగీకరించింది. కాగా.. సవరణలోని వివిధ అంశాలకు సంబంధించి పిటిషన్లలో అనేక ప్రశ్నలు లేవనెత్తారు. ఈ అంశంపై తాజాగా వక్ఫ్ చట్టంపై ప్రశ్నలు లేవనెత్తే వారి కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ జాయింట్ కమిటీ ఛైర్మన్ జగదాంబికా పాల్ స్పందించారు.ఈ చట్టంలో ఒక్క తప్పు తేలితే, తాను తన ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని ఆయన స్పష్టం చేశారు. జాతీయ మీడియా సంస్థతో జగదాంబికా పాల్ తన భావాలను పంచుకున్నారు. రాజకీయ పార్టీలు ఓటు– బ్యాంకు రాజకీయాల కోసం ఇలా చేస్తున్నాయి. ముస్లింలను సంతృప్తిపరిచే రాజకీయాలు సరికాదు. నేను ఎలాంటి రాజకీయాలతో ప్రేరణ పొందలేదు. పూర్తి నిష్పాక్షికతతో పనిచేస్తున్నాను. వక్ఫ్ సవరణ బిల్లుకు ముందు బీజేపీ 38 సమావేశాలు నిర్వహించింది, అన్ని ప్రశ్నలు నిరాధారమైనవి. కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థం కోసం ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లలో కొత్త బిల్లు ప్రకారం.. వక్ఫ్ బోర్డులో హిందువులను ఎలా చేరుస్తారనే ప్రశ్న బలంగా వినిపిస్తోంది. దీనికి సంబంధించిన ప్రశ్నలను సుప్రీంకోర్టు కూడా లేవనెత్తింది. ముస్లింలను హిందూ సంస్థలలోకి అనుమతిస్తారా? అని ప్రశ్నించింది. ఈ అంశంపై స్పందించిన జగదంబికా పాల్.. సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకారం వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరుల ఉనికిని ఇప్పటికే నిర్ణయించామని చెప్పారు. వక్ఫ్ బోర్డు ఒక చట్టపరమైన సంస్థ.. మతపరమైన సంస్థ కాదని జగదంబికా పాల్ స్పష్టం చేశారు.

# తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం

- **కడ్డీల రూపంలోకి దేవాలయ బంగారం**
- **వేయికిలోల బంగారాన్ని కరిగించి డిపాజిట్**

**చెన్నై,ఏప్రిల్17( వెలుతురు):**
తమిళనాడులోని వివిధ ఆలయాలకు చెందిన బంగారాన్ని ప్రభుత్వం కడ్డీల రూపంలోకి మార్చింది. దీనిని ఆయా బ్యాంకుల్లో నిల్వ చేశారు. 21 ఆలయాలకు భక్తులు సమర్పించిన, నిరుపయోగంగా ఉన్న 1,000 కిలోలకు పైగా బంగారు వస్తువులను కరిగించినట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. వాటిని 24 క్యారట్ల కడ్డీలుగా మార్చి బ్యాంకులో డిపాజిట్ చేసినట్లు– తెలిపింది. తద్వారా ఏటా రూ.17.81 కోట్లు వడ్డీ రూపంలో ఆదాయం వస్తోందని ప్రభుత్వం వెల్లడించింది. పెట్టుబడి ద్వారా వచ్చే వడ్డీని సంబంధిత ఆలయాల అభివృద్ధికే వినియోగిస్తామని తమిళనాడు ప్రభుత్వం పేర్కొంది. హిందూ , దేవాదాయ శాఖకు సంబంధించిన ఓ విధానపర పత్రాన్ని మంత్రి శేఖర్ బాబు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు ఒకరు చొప్పున ముగ్గురు రిటైర్డ్ న్యాయమూర్తులతో కమిటీలను ఏర్పాటు– చేశామన్నారు. తిరుచ్చిరాపల్లి జిల్లాలోని మరియమ్మన్ ఆలయం నుంచి గరిష్ఠంగా 424 కేజీల బంగారం వచ్చినట్లు– ప్రభుత్వం వెల్లడించింది. హెచ్‌ఆర్‌సీఈ శాఖ నియంత్రణలో ఉన్న ఆలయాల్లో నిరుపయోగంగా ఉన్న వెండి వస్తువులను కూడా కరిగించేందుకు అనుమతి ఇచ్చామని తెలిపింది. నిరుపయోగంగా ఉన్న వెండి, బంగారాలతో వడ్డీ ద్వారా ఆదాయం సమకూర్చాలన్నదే తమ లక్ష్యమని ప్రభుత్వం వెల్లడించింది. దీంతో ఆలయాల అభివృద్ధికి అవకాశం ఏర్పడనుందని పేర్కొంది.






# రెండోరోజూ వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ

### చట్టసవరణకు ముందు అనేక చర్చలు జరిగాయి

### పూర్తి వివరాలు అందించేందుకు వారం సమయం కోరిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ, ఏప్రిల్17( వెలుతురు):**
పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అందులోభాగంగా సుప్రీంకోర్టులో వాదనలు ప్రారంభమైనాయి. అయితే వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని బుధవారం సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం తరపున ఎస్ జి తుషార్ మెహతా వాదిస్తున్నారు. ఆ క్రమంలో కొన్ని సెక్షన్లను మాత్రమే చదివి నిర్ణయం తీసుకోవద్దని ఆయన ధర్మాసనాన్ని కోరారు. ఈ విషయంలో అనేక సవరణలు,కమిటీల ఏర్పాట్లు–,లక్షల సంఖ్యలో అభ్యర్థనలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామాలకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగానూ, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారని వివరించారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ స్టే ఇవ్వడం కఠినమైన నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దయచేసి తనకు ఒక వారం సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అలాగే తన వాదనలతో పాటు– డాక్యుమెంట్లను సమర్పించడానికి సైతం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. మేము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదన్నారు. ఐదేళ్ల వరకు ప్రొవిజెన్స్ ఉన్నాయని తమకు తెలుసునని స్పష్టం చేశారు... వాటిని తాము స్టే చేయడం లేదని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలపై ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. దయ చేసి తమ వాదనను వినాలని కోరారు. ఒక వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. అలాగే తాము ఎలాంటి నియామకాలు చేయమని ధర్మాసనానికి విన్నవించారు. ఇంతలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకొని .. తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు వద్దన్నారు. దీంతో ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. ఏ రాష్ట్రం అయినా.. నియామకాలు చేస్తే.. అవి చట్టబద్ధమైనవిగా పరిగణించకూడదన్నారు. తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు– ఆయన స్పష్టం చేశారు. దీంతో కౌంటర్ దాఖలు చేయడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం వారం రోజులు సమయం ఇచ్చింది. అలానే తదుపరి విచారణ తేదీ వరకు ఎలాంటి నియామకాలు జరగకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక తదుపరి విచారణ తేదీ వరకు.. యూజర్ వై వక్ఫ్‌గా పర్కొన్నవాటితో పాటు నోటిఫికేన్ ద్వారా రిజిస్టర్ చేయబడినవి.. డీ నోటిఫై చేయకూడదంటూ సుప్రీం కోర్టు ఆదేశించింది. మరోవైపు.. అంత వరకు వక్ఫ్ ఆస్తుల్లో ఎటు–వంటి మార్పులు చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వర్క్ బోర్డులో ఎటు–వంటి నూతన నియామకాలు చేయొద్దని సూచించింది. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలపై వారం రోజుల్లో వివరణాత్మక సమాధానం ఇవ్వాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# కెటిఆర్‌కు మతి భ్రమించింది

- **అందుకే చిల్లర మాటలు మాట్లాతున్నాడు**
- **నోరు అదుపులో పెట్టుకోకుంటే శాస్తి తప్పదు**
- **కెటిఆర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



**హైదరాబాద్,ఏప్రిల్17( వెలుతురు):**
ప్రజా ప్రభుత్వం పైన కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని ప్రభుత్వ విప్ బీర అయిలయ్య విమర్శలు గుప్పిస్తున్నారు. అధికారం పోయిందన్న అక్కసుతో ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని, కేటీఆర్ వెకిలి చేష్టలతో మాట్లాడుతున్నాడని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో..లేకుంటే నాలుక కోస్తామని, అవినీతి డబ్బుతో పెట్టిన పింకీ మీడియా తో ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చేస్తున్నాడని మండిపడ్డారు. చిల్లర మల్లర రాజకీయాల్లో చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో తిరగనివ్వరని, పేదలకు సన్నబియ్యం ఇస్తు పేదోడి బువ్వ పెడుతుంటే ఓర్వలేక ప్రభుత్వాన్ని పడగొడతామని నీచాతి నీచంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం గురించి, ముఖ్యమంత్రి గురించి మరోసారి మాట్లాడితే గ్రామాల్లో ప్రజలు రాళ్లతో కొడతారు..జాగ్రత్త అని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు. ప్రజా ప్రభుత్వాన్ని కూల్చుతామని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడని, రియల్టర్లు, బ్రోకర్లు, భూ స్కాం లు చేసిన వారు చందాలు ఇస్తున్నరని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనమని చందాలు ఇస్తున్నారని మాట్లాడుతున్నాడని, మీ లాగా సంతలో పశువుల్లా మా ఎమ్మెల్యేలు అమ్ముడుపోరు.. ప్రజలు ఎన్నుకున్న నిఖార్సైన ఎమ్మెల్యేలు అని ఆయన వ్యాఖ్యానించారు. మా ఎమ్మెల్యేలు ఎవరూ అమ్ముడు పోవడానికి సిద్ధంగా లేరని, నీ నాయకత్వం నచ్చకనే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మా పార్టీకి వచ్చారన్నారు. ధరణితో భూములను కొల్లగొట్టి ఆ డబ్బుతో ఎమ్మెల్యేలను కొనాలని కేటీఆర్ చూస్తున్నాడి ఆయన మండిపడ్డారు. కేటీఆర్..నీ అయ్య జేజమ్మ దిగివచ్చినా పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది...రాసి పెట్టుకో అని, అసెంబ్లీ ఎన్నికల్లో బొందపెట్టారు.. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చిన సిగ్గు రాలేదన్నారు.

## సచివాలయ ముట్టడికి పార్ట్ టైమ్ అధ్యాపకుల యత్నం

**హైదరాబాద్,ఏప్రిల్17( వెలుతురు):**
సచివాలయం వద్ద ఉద్రిక్తత నెలకొన్నది. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో 21న సవరించాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీల పార్ట్‌టైం అధ్యాపకులు సెక్రటేరియట్‌ను ముట్టడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సెక్రటేరియట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, పార్ట్-టైం లెక్చరర్లకు మధ్య వాగ్వాదం, స్వల్ప తోపులాట జరిగింది. అనంతరం వారిని వానుల్లో ఎక్కించి అక్కడి నుంచి తరలించారు. ఈ సందర్భంగా తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్సిటీ-ల్లో 900 మంది పార్ట్-టైం అధ్యాపకులు ఉన్నారని, జీవో 21 ప్రకారం రెగ్యులర్ అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తే తమ ఉద్యోగాలు పోతాయన్నారు. దీంతో తమ కుటు-ంబాలు రోడ్డుపాలు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. అధ్యాపక నియామకాల్లో పార్ట్-టైం అధ్యాపకులకు ప్రథమ ప్రాధాన్యం కల్పించాలని కోరారు. జీవో 21కి వ్యతిరేకంగా పార్ట్ -టైమ్ అధ్యాపకులు గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించిన విషయం తెలిసిందే.

## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం

- దాల్మియా సిమెంట్ ఆస్తులను అటాచ్ చేసిన ఇడి



**అమరావతి,ఏప్రిల్17( వెలుతురు):**
జగన్ అక్రమాస్తుల కేసులో కీలకపరిణామం చోటుచేసుకుంది. దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌అటాచ్ చేసింది. రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు తెలిపింది. కడప జిల్లాలో 417 హెక్టార్ల సున్నపురాయి గనులను అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్‌కు లీజుకిచ్చింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నాయని సీబీఐ గతంలోనే ఆరోపించింది. జగన్‌తో కలిసి దాల్మియా సిమెంట్స్ అక్రమంగా సున్నపురాయి గనుల లీజులు పొందినట్లు సీబీఐ 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ధి పొందినట్లు అందులో పేర్కొంది. రఘురామ్ సిమెంట్స్‌లో రూ.95 కోట్ల విలువైన షేర్లు, రూ.55 కోట్లు- హవాలా రూపంలో దాల్మియా సిమెంట్స్ ఇచ్చినట్లు- అభియోగం మోపింది. సీబీఐ ఛార్జ్ షీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. తాజాగా రూ.793 కోట్ల విలువైన అస్తులను అటాచ్ చేసింది.

## యంగ్ గ్లోబల్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు

- తెలుగువారికి గర్వకారణమంటూ చంద్రబాబు అభినందన




**అమరావతి,ఏప్రిల్17( వెలుతురు):**
దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఈ ఏడాది యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయడుకు సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు మన దేశానికి.. మరి ముఖ్యంగా మన తెలుగు జాతికి గర్వ కారణమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సేవను అంకిత భావంతో చేస్తున్నారంటూ రామ్మోహన్ నాయుడుపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. ఇది దేశంలోని యూవతకు స్ఫూర్తినిస్తుందన్నారు. మన రాష్ట్రంతోపాటు- దేశ పురోగతికి కృషి చేస్తూ.. ప్రపంచ వేదికపై భారత్ స్వరాన్ని వినిపిస్తూ.. ఆయన నిరంతరం విజయాలను సాధించాలని కోరుకొంటు-న్నట్లు- సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ ఏడాది జనవరిలో యూరప్‌లోని దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆంధప్రదేశ్ ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, టీ-జీ భరత్ తదితరులు హాజరయ్యారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కేంద్రమంత్రులు సైతం వెళ్లారు. వారిలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు. అయితే ఈ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టు-బడులు వచ్చాయి.

# ఎకో టూరిజంపై వేగంగా అడుగులు వేయండి

- పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు అవసరం
- అటవీ శాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం
- తెలంగాణ సెక్రటేరియట్‌లో హరిత నిధి రివ్యూ సమావేశం





**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 17:**
తెలంగాణలో ఎకో టూరిజంపై వేగంగా అడుగులు వేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆదేశించారు. విదేశీయులను కూడా ఆకర్షించే విధంగా ప్రణాళికలు రూపకల్పన చేయాలని సూచించారు. దీనికి సంబంధించి అటవీ, టూరిజం, పరిశ్రమల శాఖలతో కూడా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు కీలకమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. గురువారం తెలంగాణ సచివాలయంలోని అటవీ మంత్రి శాఖ పేషిలో 'తెలంగాణ హరిత నిధి' రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అటవీ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్(హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్ఎం డోబ్రియాల్, పీసీసీఎఫ్(వైల్డ్ లైఫ్) ఏలూ సింగ్ మేరు, డాక్టర్ సువర్ణ(క్యాంపా), సీసీఎఫ్ డాక్టర్ జి. రామలింగం(సోషల్ ఫారెస్టు), డాక్టర్ బీమా నాయక్, డాక్టర్ ప్రభాకర్,(సీసీఎఫ్), పలు జిల్లాల డీఎఫ్ఓలు, ఆర్థిక శాఖ సహా ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హరితనిధి వినియోగంపై సమగ్ర చర్చించారు. నర్సరీలను ఏర్పాటు చేయడం, మొక్కలు నాటడం, నీళ్లు పోయడం, సంరక్షించడం, మొక్కల లెక్కలు తేల్చడం, పచ్చదనంపై అవగాహన పెంచే కార్యక్రమాలు, ప్రణాళికల రూపకల్పన, అమలు, పర్యవేక్షణ వంటి అవసరాలకు మంత్రి సురేఖ ప్రత్యేక సూచనలు చేశారు. 2024-25 హరిత నిధి బడ్జెట్, 2025-26 బడ్జెట్ మీద మంత్రి అనుమతులను అధికారులు స్వీకరించారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ... కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి, మన రాష్ట్రం పట్ల చాలా సానుకూలంగా ఉన్నారని గుర్తు చేశారు. ఏమైనా పెండింగ్ అంశాలు ఉంటే త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఫారెస్ట్ ఫైర్స్ మీద కూడా సమావేశంలో చర్చ జరగ్గా వాటిని తగ్గించేందుకు ప్రస్తుతం అవలంభిస్తున్న విధానాలపై మంత్రి ఆరా తీశారు. వీటిపై రానున్న రోజుల్లో మరింత శాస్త్రీయంగా ముందుకు వెళ్ళేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.

### వానరాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

రాష్ట్రంలో వానరాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఒకసారి వనాలను వీడిన వానరాలు మళ్ళీ అడవి బాట పట్టవని, అందువల్ల వాటి కోసం కొన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. హరిత నిధిలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీలలో ఇచ్చే మొక్కల్లో ఎక్కువగా వానరాలు తినే మొక్కలు అందజేయాలని సూచించారు. దాని వల్ల వాటిని సంరక్షించినట్టు అవుతుందని చెప్పారు. ఈ విషయంపై సమగ్రంగా నివేదికలు తయారు చేసుకోని ముందుకు వెళ్ళాలని అన్నారు.

# అంబేద్కర్ ను ఓడించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే



**కాసం వెంకటేశ్వర్లు**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 17:**
ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను ఎన్నికల్లో ఓడగొట్టిన నీచపు చరిత్ర కాంగ్రెస్ పార్టీదని రాష్ట్ర బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తెలిపారు, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఎమర్జెన్సీని విధించి ప్రజల గుండెల్లో చీకట్లు నింపిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన విమర్శించారు,దేశాన్ని మతం పేరుతో విడగొట్టిన నీచపు చరిత్ర కాంగ్రెస్ పార్టీది.దేశానికి స్వాతంత్ర్యం తెచ్చామని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ.. పాకిస్తాన్, బంగ్లాదేశ్ ఏ విధంగా ఏర్పాటు అయ్యాయి..? ఆ వేర్పాటువాదానికి కారణం ఎవరో కూడా చెప్పాలని కాసం డిమాండ్ చేశారు,ఈ దేశ ప్రతి పౌరుడు చట్టాలకు లోబడి నడుచుకోవాలి. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం చేసి బిజెపి కార్యకర్తల పై, ఆర్ఎస్ఎస్ లాంటి సేవా సంస్థలపై నిషేధం విధించినప్పుడు చట్టపరంగా ఎదుర్కొన్నాం తప్ప, ఇలా రోడ్లమీదకి రాలేదు.ఈ దేశ చట్టాలపై ప్రజాస్వామ్యం పై గౌరవంతో కేసులను ఎదుర్కొని నిర్దోషులుగా బయటకు వచ్చిన చరిత్ర బిజెపిది.పాతాళం నుండి ఆకాశం వరకు అవినీతిమయం చేసి దేశాన్ని అంధకారంగా చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది.బిజెపి కార్యకర్తలు గాని నేతలు కానీ ఏ రోజు రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిని అనుచితంగా వ్యాఖ్యలు చేయలేదు.కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తుల గురించి ఎలా మాట్లాడాలోతెలియకపోవడం సిగ్గుచేటు.బిజెపి నాయకులపై అద్దంకి దయాకర్, అంజన్ కుమార్ యాదవ్ మాటలు.. వారి భాష కాంగ్రెస్ పార్టీ నైజాన్ని మరోసారి బయటపెట్టింది.ఇలాంటి కారుకూతలు కూసే అద్దంకి దయాకర్ కాంగ్రెస్ పార్టీకి అడ్డంకిగా మారాదని ఇన్ని రోజులు పక్కకు పెట్టారు. పదవి రాగానే మళ్లీ అవే కారుకూతలు కూస్తే ప్రజలు ఊరుకోరని హెచ్చరిస్తున్నామనీ వెంకటేశ్వర్లు అన్నారు,దేశ ప్రధాని మోదీ గారిపై దిగజారుడు మాటలు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. మీ నేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ లాంటి మీ నాయకత్వం మీకు అలాంటి భాషా, అలాంటి మాటలు, అలాంటి సంసృ్కతి నేర్పారు కానీ మాకు మా నేతలు అలా నేర్పలేదు.మా నాయకులు ఆత్మ గౌరవంతో ప్రజల కోసం పనిచేస్తారు, వ్యక్తిగతంగా, రాజకీయంగా మర్యాదతో వ్యవహరిస్తారు.తప్పు చేయకపోతే కోర్టులను ఆశ్రయించి నిర్దోషులుగా బయటకి వచ్చే అవకాశం ఉంది. నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్, సోనియా తప్పు చేశారు కాబట్టి ఇక జైలుకు వెళ్ళిపోవాలని అభద్రతతో ఇలా రోడ్లెక్కి ఆందోళనలు చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీకి ఈ దేశ రాజ్యాంగం పైన కానీ కోర్టుల పైన కానీ విశ్వాసం లేకనే ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు.అధికారంలో ఉన్నప్పుడు ఇలా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసి చట్టాలను తుంగలో తొక్కి వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటయ్యింది. కొత్తగా ఎన్నికైన అద్దంకి దయాకర్ క్రమశిక్షణ, బాధ్యతలు తెలుసు కోకుండా మాట్లాడటం సిగ్గుచేటు. ప్రజలు దూరం పెడితే మేనేజ్మెంట్ కోటా లో ఎంఎల్సి అయిన వ్యక్తి అద్దంకి దయాకర్.ప్రధాని మోదీని విమర్శించే స్థాయి దయాకర్ ది కాదని హెచ్చరిస్తున్నాం. స్వాతంత్ర్యం సాధించిన తర్వాత కూడా, కాంగ్రెస్ పార్టీ తన పాలనలో దేశాన్ని దోచుకుంటూ, ప్రజలకు నష్టాన్ని కలిగించిందని కాసం అన్నారు,అవినీతికి పాల్పడిన వారు, రాజ్యాంగాన్ని గౌరవించకపోవడం.., ఎవరూ వారికి ప్రశ్నలు వేయకూడదనే అనుకోవడం దేశ చట్టాలకు, ప్రజాస్వామ్యానికి అవమానం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లు నకిలీ గాంధీలు అని ఆరోపించారు ,కాంగ్రెస్ పార్టీని మూసీనదిలో ముంచి బొంపపెట్టే సమయం ఆసన్నమైంది.కాంగ్రెస్ అధినాయకత్వం, తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కొన్ని ముఠాలను రెచ్చగొట్టి రోడ్లమీద ధర్నాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం మీద నమ్మకం లేకుండా దాన్ని అగౌరవపరుస్తూ, జ్యుడీషరీ వ్యవస్థ పైన దౌర్జన్యంగా ప్రవర్తిస్తోంది. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్నిగౌరవించాల్సిందిపోయి.ఇలా ప్రవర్తించడం సిగ్గుచేటు అని కాసం విమర్శించారు,దేశ ప్రధాని మోదీ పైన కాంగ్రెస్ నాయకులు అసభ్య పదజాలంతో మాట్లాడడం, దేశ న్యాయ వ్యవస్థ పైన అవమానకరంగా వ్యవహ రించడం ఉన్మాదపు చర్య అన్నారు బిజెవైఎం శాంతియుత నిరసన చేయడానికి కనీసం రెండు నిమిషాలు కూడా అనుమ తించకుండా, పోలీసులు అడ్డుకోవడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోందని విమర్శించారు శాంతియుతంగా నిరసన తెలిపిన బిజెవైఎం కార్యకర్తలను లాక్కెళ్లి, పోలీస్ స్టేషన్లకు తరలించడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోంది. పోలీసులు కేవలం కాంగ్రెస్ పార్టీకి సెక్యూరిటీ ఇవ్వడమే కాకుండా, రాజ్యాంగాన్ని గౌరవించని వారు ధర్నాలు చేయడానికి మరింత ప్రోత్సాహం ఇచ్చేలా ఉన్నారు. అద్దంకి దయాకర్చర్యలు, తన రాజకీయ పదవిని మించిన అసభ్య ప్రవర్తనను కొనసాగించడాన్ని బిజెపి తప్పుపడుతోంది.ఆయన ఎమ్మెల్సీ పదవిని రద్దు చేయాలని శాసనమండలి చైర్మన్ని విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు ,ప్రధాని మోదీ పట్ల అసభ్య పదజాలంతో మాట్లాడిన కాంగ్రెస్ నాయకుల పై పోలీసులు వెంటనే కేసులు వేసి విచారణ జరపాలి. వారి ప్రవర్తన రాజ్యాంగ, ప్రజాస్వామ్య గౌరవాన్ని అవమానపరుస్తోంది.ఒక వైపు దేశద్రోహులు, రాజ్యాంగాన్ని గౌరవించని కాంగ్రెస్ పార్టీకి సెక్యూరిటీ ఇవ్వడం, మరొక వైపు బీజేవైఎం లాంటి శాంతియుత నిరసనకారులను అడ్డుకోవడం దుర్మార్గ చర్య.యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరుతో అవినీతి జరిగింది. ఇది బిజెపి ప్రభుత్వం లేదా బిజెపి నాయకులు పెట్టిన కేసులు కాదు. ఇది ఒక ప్రైవేటు వ్యక్తి పెట్టిన కేసు,.. హైకోర్టు, సుప్రీంకోర్టు తర్వాతఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు కేసు ఫార్వర్డ్ చేయడం జరిగిందన్నారు, సుప్రీంకోర్టు మనీ లాండరింగ్, అవినీతి, హవాలా, దేశ సొమ్ము కొల్లగట్టడాన్ని గుర్తించటంతో, ఇప్పుడు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సామ్ పిట్రోడా వంటి వ్యక్తుల సంబంధిత 986 కోట్లు జప్తు చేయాలని సుప్రీంకోర్టు తేల్చింది.సోనియా, రాహుల్ ఆస్తుల జప్తు విషయంలో కాంగ్రెస్ పార్టీ గగ్గోలు పెట్టడం, రోడ్డుమీద ధర్నాలు చేసి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. దేశ వ్యతిరేక కార్యక్రమాలకు ఉసిగొల్పడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తోంది. మా బిజెపి నాయకత్వం మాకు సంస్కారం, విజ్ఞతను నేర్పించింది. కానీ, మీ నాయకత్వం స్కాములు, లూటీలు చేయడం, పరుష పదజాలంతో ప్రజల్ని అవమానించడం నేర్పలేదు. ఇప్పటికైనా అద్దంకి దయాకర్, అంజన్ కుమార్ క్షమాపణ చెప్పాల్సిందే, లేదంటే బిజెపి, బీజేవైఎం శ్రేణులు చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నామని కాసం వెంకటేశ్వర్లు తెలిపారు,

# గోశాల వ్యవహారంతో ఉద్రిక్తత

- భూమనకు సవాల్ విసిరిన టిడిపి
- మందీమార్బలం లేకుండా వెళ్లాలని భూమనకు సూచన
- భారీగా కార్యకర్తలతో రాకుండా అడ్డుకున్న పోలీసులు
- తోక ముడిచాంటూ భూమన ఎదురుదాడి



**తిరుపతి,ఏప్రిల్17( వెలుతురు):**
టీటీడీ గోశాల వ్యవహారంపై వైసీపీ రాజకీయ రచ్చకు దిగింది. పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి గోశాలను సందర్శించేందుకు పోలీసులు అనుమతించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలతో హడావుడి చేయకుండా గోశాలకు వెళ్లాలని పోలీసులు భమనకు సూచించారు. ఆయన మాత్రం తనను పోలీసులు ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారంటూ ఆరోపిస్తున్నారు. టీడీపీ నేతల ఛాలెంజీపై తాను స్పందించానని, తనను రమ్మని వాళ్లే నిర్బంధించడం ఎంత వరకు న్యాయమని భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు. టీడీపీ నేతలు గోశాల వద్ద ఉన్నప్పుడే నన్ను అనుమతించాలని అన్నారు. తాను ఒక్కడినే రావడానికి సిద్ధమని.. టీడీపీ నేతలు వెళ్లిపోయాక అనుమతిస్తే ఏం ఉపయోగమని అన్నారు. పోలీసుల బలగాలతో నిర్బంధించడం దారుణమన్నారు. కాగా అంతకుముందు పద్మావతి పురంలో భూమన కరుణాకరరెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు భారీగా మోహరించారు. గోశాలకు వెళ్లేందుకు భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటి సీఎం నారాయణ స్వామి సిద్ధమయ్యారు. దీంతోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డుపై పడుకుని పోలీసులు తీరుపై నిరసన తెలిపారు.గోశాలల్లో మూగ జీవాల మృతిపై రాజకీయ రగడ జరుగుతోంది. వైసీపీ, కూటమి నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలకు గుంపులుగా రావద్దని వైసీపీ నేతలకు తిరుపతి పోలీసుల సూచించారు. గోశాలలో గోవుల మృతికి సంబంధించి కూటమి ప్రజా ప్రతినిధులు.. తిరుపతి మాజీ ఎమ్మెల్యే సవాళ్లపై పోలీసు శాఖ గురువారం ఈ ప్రకటన విడుదల చేసింది. కార్యకర్తలతో కాకుండా గన్ మెన్‌లతో గోశాలను సందర్శించి, మీడియాతో మాట్లాడి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా వెళ్లిపోవాలని భూమన కరుణాకరరెడ్డికి పోలీసులు సూచించారు. శాంతి ర్యాలీ పేరుతో వందలాది కార్యకర్తలతో కాకుండా గన్ మెన్ లతో గోశాలను సందర్శించి మీడియాతో మాట్లాడవచ్చని కూటమి ఎమ్మెల్యేలు, నాయకులను పోలీసులు కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. అయితే అర్ధరాత్రి నుంచే తనను, తమ నేతలను హౌస్ అరెస్టు చేశారని మాజీ ఛైర్మన్, వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. యాభై మందికి పైగా పోలీసులు తన ఇంటిని చుట్టుముట్టారని, తిరుపతి ఎస్వీ గోశాలలోని నిజాలు నిగ్గుతేల్చాలని బయలుదేరితే పోలీసులతో అడ్డుకున్నారని మండిపడ్డారు. ఎస్పీతో కూడా ప్రభుత్వం అబద్ధం చెప్పిందని భూమన పేర్కొన్నారు. తమని గోశాల వద్దకు పంపలేదని, అందుకే రోడ్డుపై బైఠాయించామని భూమన చెప్పారు. ఎస్వీ గోశాలపై కూటమి నేతలు, భూమన పరస్పర సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గోశాల రావాలని సవాల్ విసిరిన వెంటనే నేను సిద్ధం అంటూ చాలెంజ్ స్వీకరించాను. నాతో సహా మా నేతలందరినీ హౌస్ అరెస్టు చేశారు. యాభై మందికి పైగా పోలీసులు నా ఇంటిని చుట్టుముట్టారు. నిజాలు నిగ్గుతేల్చాలని బయలుదేరితే పోలీసులతో అడ్డుకున్నారు. మమ్మల్ని వెళ్ళకుండా అడుగుఅడగునా అడ్డుకున్నారు. నాకు ఫోన్ చేసి గోశాలకు రావాలని ఎమ్మెల్యేలు కోరారు, వస్తానని వారికీ చెప్పాను. నాకు సవాల్ విసిరిన పల్లా శ్రీనివాస్ రాకుండా తోకముడిచారని అన్నారు.గురువారం ఉదయం గోశాల వద్దకు కూటమి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, కలికిరి మురళీ మోహన్, ఆరణి శ్రీనివాసులతో పాటు బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి తదితరులు వెళ్లారు. అక్కడి నుంచే భూమన కరుణాకర్ రెడ్డికి వారు ఫోన్ చేశారు. అసత్య ఆరోపణలు చేయడం కాదని, క్షేత్రస్థాయికి రావాలని కోరారు. పోలీసులు సూచనల మేరకు ఐదుగురితో రావాలని భూమనను కోరారు. గోశాలకు వస్తానని భూమన వారికి తెలిపారు. ఈ నేపథ్యంలో గోశాల వద్ద భారీగా పోలీసులు మోహరించారు.

# సొరంగం మార్గంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

● మూడు షిఫ్టుల్లో ముమ్మరంగా పనులు



**అచ్చంపేట,ఏప్రిల్17( వెలుతురు):**
శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో గల్లంతైన కార్మికుల ఆచూకీ కోసం మూడు షిఫ్ట్‌లుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నామని ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వెల్లడించారు. ఘటన జరిగి 54 రోజులుగా గడుస్తున్నా గల్లంతైన వారి జాడ తెలియరాకపోవడంతో కార్మికుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఎస్ఎల్‌బీసీ చేపట్టిన సహాయక చర్యలపై ప్రత్యేక అధికారి గురువారం కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ తెలుసుకునేందుకు డీ-1, డీ- 2 ప్రాంతాలలో అన్వేషణ జరిగిందని, ప్రస్తుతం డీ-2 ప్రాంతంలో పూర్తిస్థాయిలో మట్టి తవ్వకాలు, టీ-బీఎం కత్తిరింపు పనులు కొనసాగుతున్నాయని వివరించారు. డీ-2 ప్రాంతంలో 5 ఎస్కవేటర్ల సహాయంతో పెద్ద బండ రాళ్లను తొలగిస్తూ , అత్యధికంగా ఉన్నటు-వంటి మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా టన్నెల్ బయటకీ పంపుతున్నామని వెల్లడించారు. ఊట నీటిని నిర్విరామంగా బయటకు పంపించేస్తున్నట్లు- తెలిపారు. టన్నెల్ లోపల ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని నిషిద్ధ ప్రదేశంగా గుర్తించి కంచె ఏర్పాటు- చేసినట్లు-, టన్నెల్ నిపుణులు ప్రమాద ప్రదేశాన్ని నిరంతరం పరిశీలనలో ఉంచినట్లు-, సహాయక చర్యల్లో పాల్గొంటు-న్న సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచించినట్లు- పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కేంద్ర రాష్ట్ర సహాయక బంధాల ఉన్నతాధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ టీచర్ల గాంధీభవన్ ముట్టడి

● పోస్టులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్17( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ గాంధీభవన్‌ను ముట్టడించారు. మొత్తం 12 విశ్వవిద్యాలయాల్లో సుమారు 1,400 మంది కాంట్రాక్ట్ టీచర్లు పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీ-చర్స్ జేఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ సామర్ల విజయేందర్ రెడ్డి నాయకత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్ చేస్తామని చెప్పిన మాటలను మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది గడుస్తున్నా, ఈ విషయంపై ఏ ఆలోచన కనిపించడం లేదని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంట్రాక్ట్ టీ-చర్లు తీవ్ర అనిశ్చితిలో ఉన్నారని, తమ కుటు-ంబాలను పోషించలేని దుస్థితి నెలకొన్నదని ఆయన పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు కూడా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, అందుకే చివరికి రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఇప్పటి-కై-నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, తమ హామీలను నిలబెట్టు-కుని యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులర్ చేయాలని వారు కోరారు. లేకపోతే, తమ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# మేము మంత్రులమే... వాళ్లకు, మాకు తేడా ఏంటీ...




**కరీంనగర్, ఏప్రిల్17( వెలుతురు):**
తెలంగాణ మంత్రుల్లో హెలికాప్టర్ ఉపయోగించే విషయంలో భేదాభిప్రాయాలు వచ్చినట్లు రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. హైదరాబాద్‌కు దూరంగా ఉన్న జిల్లాలకు వెళ్లేందుకు మంత్రులు హెలికాప్టర్ ఉపయోగిస్తున్నారు. అయితే కొంత మంది మంత్రులు మాత్రమే హెలికాప్టర్ ఉపయోగిస్తుండటం, మరికొందరికి హెలికాప్టర్ అందుబాటులో ఉండకపోవడంతో వారంతా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్న చర్చ జరుగుతోంది.సాధారణంగా ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి ప్రభుత్వ హెలికాప్టర్‌ను ఉపయోగిస్తూ జిల్లాల పర్యటనలు చేస్తున్నారు. సీఎం పర్యటన ఎక్కడా లేనప్పుడు, హెలికాప్టర్ ఖాళీగా ఉంటే మాత్రమే మంత్రులు దానిని ఉపయోగించుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. కానీ అలా ఒక్క మంత్రికే కాకుండా ఇద్దరు ముగ్గురు మంత్రులు, ఉన్నతాధికారులు హైదరాబాద్‌కు దూరంగా ఉండే జిల్లాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు హెలికాప్టర్ ను ఉపయోగించుకునే అవకాశం ఉందని..అందుకు ప్రత్యేకంగా నిబంధనలంటూ ఏమీ లేవని అధికారులు చెబుతున్నారు.అయితే కొన్ని కీలక శాఖలు నిర్వర్తిస్తున్న మంత్రులు తరుచూ హెలికాప్టర్ ను ఉపయోగిస్తున్నారు. దూర ప్రాంతాలకే కాదు దగ్గర్లో ఉన్న జిల్లాలకు కూడా అందులోనే వెళ్తున్నారన్న టాక్ సచివాలయవర్గాల్లో విన్పిస్తోంది. నలుగైదుగురు మంత్రులు మాత్రమే రెగ్యులర్ గా హెలికాప్టర్ ను ఉపయోగించుకోవడం, మిగతా మంత్రులకు ఆ అవకాశం రాకపోవడంతో వారంతా కొంత అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్న చర్చ జరుగుతోంది.ఓ మంత్రి ఐతే రంగారెడ్డి జిల్లా పర్యటనకు సైతం హెలికాప్టర్ ను వాడుతున్నారంటూ చర్చ నడుస్తోంది. కొంతమంది మంత్రులకు దూరంలో ఉన్న జిల్లాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు వెళ్లాల్సి వచ్చినా హెలికాప్టర్ ఇవ్వడం లేదని వాపోతున్నారట. పైగా నల్గొండ జిల్లా మంత్రులు మాత్రమే హెలికాప్టర్ వాడుతున్నారని.. అందులోను ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాత్రమే హెలికాప్టర్‌ను తెగ వాడేస్తున్నారని ఓ సీనియర్ మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట.అంతే కాకుండా కొంతమంది మంత్రులు ప్రైవేట్ కార్యక్రమాలకు, విందులకు సైతం హెలికాప్టర్‌ను వాడుతున్నారనే టాక్ సైతం రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. ఈ వ్యవహారం ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు తీసుకెళ్తుందన్న అభిప్రాయం సైతం వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో నల్గొండ మంత్రులకు మాత్రమే హెలికాప్టర్ భాగ్యం ఉందని తాజాగా మంత్రి దామోదర రాజనర్సింహ కామెంట్ చేయడంతో తెలంగాణ క్యాబినెట్‌లో మరోసారి గాలిమోటర్ రచ్చ మొదలైంది.అటు విపక్షాలు సైతం మంత్రుల హెలికాప్టర్ టూర్లపై విమర్శలు గుప్పిస్తున్నారు. కొంతమంది మంత్రులు హెలికాప్టర్‌ను పల్లె వెలుగు బస్సులా మార్చారంటూ విపక్ష పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. మరి ఈ గాలిమోటర్ రచ్చకు సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ స్టాప్ పెడతారా లేక ఇలాగే ఇష్యూ కంటిన్యూ అవుతుందా అనేది చూడాలి.


# మంటలు పుట్టిస్తున్న కొత్త కామెంట్స్...

**మెదక్, ఏప్రిల్17( వెలుతురు):**
బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన ఈ హాట్ కామెంట్స్ ఇప్పుడు పొలిటికల్ టర్న్ తీసుకున్నాయి.తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ పడిపోవాలని కొంతమంది కోరుకుంటున్నారా? మాకొద్దీ కాంగ్రెస్ సర్కార్ అని అంటున్నారా? ఎవరిని ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు? రేవంత్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు అవసరమైతే సాయం కూడా చేస్తామని ఆ కొందరు అంటున్నారా? మరో మూడున్నరేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగాలని గులాబీ బాస్ కేసీఆర్ కోరుకుంటుంటే.. ఇలాంటి సమయంలో అదే పార్టీకి చెందిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన హాట్ కామెంట్స్ తెలంగాణలో హాట్ టాపిక్ గా మారాయి?బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన హాట్ కామెంట్స్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో మంటలు రేపుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవాలని కొందరు కోరుకుంటున్నారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ సర్కార్ ను పడగొట్టడానికి అవసరమైతే తాము సాయం చేస్తామని బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు కోరుకుంటున్నారని ప్రభాకర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్ లో చర్చనీయాంశంగా మారాయి.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకుంటున్న ఆ బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు ఎవరని ఇటు ప్రభుత్వం పెద్దలు, అటు ప్రతిపక్షాలు కూడా ఆరా తీస్తున్నాయంట. మరో మూడున్నరేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగాలని కొద్దిరోజుల క్రితం కేసీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి సమయంలో అదే పార్టీకి చెందిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు చాలా ఇంట్రస్టింగ్‌గా మారాయి.కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంలోని బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు విసుగు చెందుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా తొగుట మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయవర్గాల్లో తీవ్ర కలకలమే రేపుతున్నాయి. ప్రభుత్వ విధానాల పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్న పారిశ్రామికవేత్తలు, బిల్డర్లు అవసరమైతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని.. అంతేకాదు వాటికయ్యే ఖర్చును కూడా తామే భరిస్తామని వారు తనతో చెప్పినట్లు తొగుట సభలో ఎమ్మెల్యే కొత్త



ప్రభాకర్ రెడ్డి పెద్ద బాంబే పేల్చారు.తెలంగాణ ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అసంతృప్తి తీవ్రంగా ఉందన్నారు. పిల్లల నుండి పెద్దల వరకు ఏ ఒక్క వర్గం కూడా రేవంత్ సర్కార్ పట్ల సంతృప్తిగా లేరని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే దాని గ్రాఫ్ పూర్తిగా పడిపోయిందని.. ప్రజలు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన ఈ హాట్ కామెంట్స్ ఇప్పుడు పొలిటికల్ టర్న్ తీసుకున్నాయి. ప్రభాకర్ రెడ్డి చెబుతున్నట్లు నిజంగానే బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అంత కోపంగా ఉన్నారా అన్న చర్చ రాజకీయవర్గాల్లో మొదలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పడిపోయిందని, దానికి తోడు హైడ్రా వల్ల నిర్మాణ రంగం నీరుగారిపోయిందని వారు అభిప్రాయం వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఇదే సమయంలో పారిశ్రామిక రంగం సైతం చతికిలపడిపోయిందని, ప్రభుత్వానికి సరైన ఇండస్ట్రియల్ పాలసీ లేనందువల్ల పారిశ్రామికవేత్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారనే చర్చ జరుగుతోంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకునే కొత్త ప్రభాకర్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేసి ఉంటారన్న టాక్ పొలిటికల్ సర్కిల్స్ లో వినిపిస్తోంది.అయితే దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన హాట్ కామెంట్స్ పై మండిపడిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అధికార దాహంతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని విమర్శించిన మంత్రి.. తమ జోలికొస్తే మాత్రం తాట తీస్తామని హెచ్చరించారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి అంటే కేసీఆర్ ఆత్మ అని.. కేసీఆర్ మాటలనే కొత్త ప్రభాకర్‌రెడ్డి చెప్పారని ఆరోపించారు. ఎమ్మెల్యే చేసిన కామెంట్స్ పై అవసరమైతే విచారణకు ఆదేశిస్తామన్నారు మంత్రి పొంగులేటి.ఇదిలా ఉంటే రేవంత్ సర్కార్ పై అంతలా కోపం పెంచుకున్న ఆ బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు ఎవరా అని ఇటు ప్రభుత్వ పెద్దలు, అటు ప్రతిపక్షాలు సైతం ఆరా తీస్తున్నాయట. అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేంత ధైర్యం చేసే బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో ఎవరున్నారంటూ తెగ ఎంక్వైరీ చేస్తున్నారట. వారెవరనేది రాబోయే రోజుల్లో బయటపడుతుందో లేదో చూడాలి.


# తెలంగాణ హైకోర్టు... 100 పర్సెంట్ క్లియరెన్స్ రేట్..



**హైదరాబాద్, ఏప్రిల్17( వెలుతురు):**
తెలంగాణ హైకోర్టు అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఇండియా జస్టిస్ రిపోర్ట్ -2025 ప్రకారం.. ఇక్కడ నూరు శాతం కేసులు పరిష్కరించబడ్డాయి. ఈ ఘనతతో తెలంగాణ హైకోర్టు దేశానికే ఆదర్శంగా నిలిచింది.ఈ అద్భుతమైన ఫలితానికి ముఖ్య కారణం ఏమిటంటే.. కోర్టు కార్యకలాపాలు మార్పు చెందడం. ఇదివరకు భౌతికంగా జరిగే విచారణల స్థానంలో ఇప్పుడు వర్చువల్ విధానం (ఆన్‌లైన్ పద్ధతి) అమల్లోకి వచ్చింది. నిపుణులు చెప్పిన దాని ప్రకారం.. కేసులను పూర్తిగా ఆన్‌లైన్‌లోనే పరిష్కరించడం.. అంటే డిజిటలైజేషన్ వైపు తెలంగాణ హైకోర్టు వేగంగా అడుగులు వేయడమే ఈ విజయానికి కారణం.అయితే ఈ విజయం అంత సులువుగా రాలేదు. ప్రారంభం నుండి ఎన్నో సవాళ్లను (అడ్డంకులను) ఎదుర్కోవాల్సి వచ్చింది. మొదట్లో కోర్టు పని ఆన్‌లైన్‌లో చేయాల్సి ఉంటుందని చెప్పగానే చాలామంది అంగీకరించలేదు. దీని వల్ల నిజంగా ఉపయోగం ఉంటుందా అని న్యాయమూర్తులు సందేహించారు. కానీ.. న్యాయవాదులకు ఆన్‌లైన్ విచారణల సామర్థ్యం.. వాటిని సులువుగా ఎలా ఉపయోగించవచ్చో తెలిసిన తర్వాత.. వారు దీనిని స్వీకరించడమే కాకుండా.. వినియోగించడంలో కూడా ముందుండటానికి సిద్ధమయ్యారు. కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలనే సంకల్పంతో చేపట్టిన పరిపాలనా చర్యలు ఈ డిజిటల్ మార్పును మరింత బలోపేతం చేశాయి.ఇంకా.. ప్రతిరోజు నమోదయ్యే కేసుల కంటే కూడా ముందుగా ఉన్న పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలనే నియమం కూడా అమల్లోకి వచ్చింది. హైకోర్టు , జిల్లా స్థాయిల న్యాయమూర్తులు ప్రతిరోజూ కొత్తగా దాఖలైన కేసుల కంటే ఎక్కువ కేసులను పరిష్కరించాలనే ఆదేశాన్ని కచ్చితంగా అనుసరించారు. దీని కోసం కేసుల నమోదు , పరిష్కారాలను రియల్ టైమ్‌లో తెలుసుకునే ఒక వ్యవస్థను అభివృద్ధి చేశారు. దీనితో కేసులు త్వరగా పరిష్కారం అవ్వడమే కాకుండా.. ప్రతి ఒక్కరూ తమ కేసులకు సంబంధించిన సమాచారాన్ని సులువుగా తెలుసుకునే వెసులుబాటు కల్పించడం ఒక అద్భుతమైన చర్యగా పేర్కొనవచ్చు.ఈ డిజిటల్ మార్పునకు ఒక ముఖ్యమైన ప్రేరణ ఏమిటంటే కోవిడ్-19 మహమ్మారి. అప్పటి ప్రధాన న్యాయమూర్తి రఘువేంద్ర సింగ్ చౌహాన్ దీనిని ఒక అవకాశంగా భావించారు. ఆయన కోర్టు వ్యవస్థను కాగితం లేకుండా పూర్తిగా డిజిటల్ విధానంలోకి మార్చారు. 2020 నుంచే పిటిషన్లు, కౌంటర్లు, విచారణ , తీర్పు ప్రక్రియలు పూర్తిగా ఆన్‌లైన్‌లోనే ప్రారంభమయ్యాయి. ఆయన 15 సంవత్సరాలకు పైగా పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ అప్పీల్స్ వంటి కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రత్యేక బెంచ్‌లకు (ధర్మాసనాలకు) స్వయంగా నాయకత్వం వహిస్తూ.. విచారణలను చాలా వేగంగా పూర్తి చేశారు. నేడు తెలంగాణ హైకోర్టులో మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం నాటి ఒక్క క్రిమినల్ అప్పీల్ కూడా పెండింగ్‌లో లేదంటే.. ఇది ఆయన నిబద్ధతకు ఒక గొప్ప ఉదాహరణ అని న్యాయ నిపుణులు చెబుతున్నారు.మహమ్మారి తీవ్రంగా ఉన్న సమయంలో, న్యాయమూర్తి చౌహాన్ అన్ని సదుపాయాలతో కూడిన 13 మొబైల్ వాన్ కోర్టులను ప్రారంభించి.. చాలా దుర్భరమైన, గిరిజన ప్రాంతాల్లో కూడా న్యాయం అందేలా చేశారు. న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది తమ అసాధారణమైన నిబద్ధతను చూపిస్తూ.. న్యాయవ్యవస్థ ఎలాంటి ఆటంకం లేకుండా సాగేందుకు తమ వేసవి సెలవులను కూడా స్వచ్ఛందంగా వదులుకున్నారు.తరువాత వచ్చిన ప్రధాన న్యాయమూర్తులు కూడా ఈ విధానాన్ని మరింత బలోపేతం చేస్తూ.. ముందుకు సాగారు. రిజిస్ట్రార్ జనరల్ ఎస్. గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. 30 లేదా 20 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న పాత కేసులకు ఎక్కువగా ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు. వాటిలో చాలా వరకు కేసులు విచారణకు వస్తుండగా.. కొన్ని కేసులను కొట్టేస్తున్నామని అన్నారు. తెలంగాణ హైకోర్టు ప్రతి నెలా సగటున 400 పాత కేసులను పరిష్కరిస్తోంది.

# సెహభాష్... పోలీస్...

**హైదరాబాద్, ఏప్రిల్17( వెలుతురు):**
దేశంలోనే తెలంగాణ పోలీసులు నెంబర్ వన్ గా నిలిచారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి.. ముఖ్యంగా పోలీసులపై భారత రాష్ట్ర సమితి నాయకులు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. పోలీసులు ప్రభుత్వానికి, ప్రజలకు కాకుండా కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా మారిపోయారని ఆరోపిస్తున్నారు.. అయితే భారత రాష్ట్ర సమితి నాయకులు చేస్తున్న ఆరోపణలకు సరైన కౌంటర్ ఇవ్వడంలో విఫలమైన కాంగ్రెస్ నాయకులకు.. ఇప్పుడు బలమైన ఆయుధం లభించింది. ఎందుకంటే దేశంలోనే తెలంగాణ పోలీసులు నెంబర్ వన్ గా నిలిచారు.. ఇండియా జస్టిస్ రిపోర్ట్ - 2025 నివేదిక ఈ వివరాలను వెల్లడించింది.. ఆ నివేదిక ప్రకారం తెలంగాణ పోలీసులు న్యాయ వ్యవస్థలో రెండవ స్థానం, న్యాయ సంబంధిత సేవలలో దేశంలోనే మూడో స్థానంలో నిలిచారు. న్యాయ సహాయం, జైళ్ల నిర్వహణను కలిపి చూస్తే జాతీయ స్థాయిలో తెలంగాణ మూడో స్థానంలో ఉంది. కెపాసిటీ, పోలీసింగ్ వంటి అంశాలలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక 2, 3 స్థానంలో నిలిచాయి. మొత్తంగా చూసుకుంటే న్యాయవ్యవస్థలు, పోలీసు వంటి విభాగాలలో దక్షిణాది రాష్ట్రాలు మిగతా ప్రాంతాల కంటే మెరుగ్గా ఉన్నాయి.. ఈ జాబితాలో కర్ణాటక ఫస్ట్ ప్లేస్ లో ఉంది. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడు రాష్ట్రాలున్నాయి. న్యాయ సహాయం, పోలీసు, న్యాయ వ్యవస్థ, జైళ్ల నిర్వహణ ఈ నాలుగు అంశాల ఆధారంగా దేశంలోనే పెద్ద, మధ్యస్థాయిలో రాష్ట్రాలను అధ్యయనం చేశారు. అనే ఆధారంగా నివేదిక రూపొందించారు. పది పాయింట్లు మార్కులుగా కేటాయించగా కేటాయించగా 6.78 స్కోర్ తో కర్ణాటక తొలి స్థానంలో గెలిచింది. 3.63 స్కోర్ తో పశ్చిమ బెంగాల్ చివరి స్థానంలో ఉంది పశ్చిమ బెంగాల్ కంటే జార?ండ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ కాస్త ముందు స్థానంలో ఉన్నాయి. అయితే గత ఏడాది తెలంగాణ 11వ స్థానంలో ఉండగా.. ఈసారి మూడో స్థానానికి వచ్చింది. ఇక ఐదవ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్.. రెండవ స్థానానికి చేరుకుంది..మనదేశంలో ప్రతి లక్ష జనాభాకు సంఘటన 197.5 మంది పోలీసులు ఉండాలి. మనదేశంలో కేవలం 155 మంది మాత్రమే ఉన్నారు. బీహార్ రాష్ట్రంలో లక్ష జనాభా కు 81 పోలీసులు మాత్రమే ఉన్నారు. దీంతో ఈ రాష్ట్రం చివరి స్థానంలో ఉంది. అయితే గతంతో పోల్చి చూస్తే బీహార్ రాష్ట్రంలో ప్రస్తుతం పరిస్థితి కాస్త మెరుగ్గానే ఉంది.. కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు గత మూడేళ్ల వ్యవధిలో న్యాయవ్యవస్థపరంగా ఉత్తమ ఫలితాలు సాధించాయి. ఒడిశా, జార?ండ్ రాష్ట్రాలు జైళ్ల నిర్వహణలో ముందు వరుసలో ఉన్నాయి. ఇక జైళ్లకు వస్తున్న ఖైదీల సంఖ్య గతంతో పోల్చి చూస్తే 50% పెరిగింది. అయితే వీరిలో అదే విధంగా అండర్ ట్రయల్స్ కావడం విశేషం..




తెలంగాణ రాష్ట్రంలో పట్టణాలలో 51,974 మందికి, గ్రామాలలో 50,373 మందికి ఒక పోలీస్ స్టేషన్ ఉంది. పోలీస్ సిబ్బందిలో 8.7%, జైలు సిబ్బందిలో 6.6 శాతం మంది మహిళలు ఉన్నారు. కింది కోర్టులలో మహిళ న్యాయమూర్తులు 55.3%, హైకోర్టులలో 33.3 శాతమంది ఉన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో 20 ఏళ్లకు పైగా పెండింగ్లో ఉన్న కేసులు 17.7%, పది నుంచి 20 సంవత్సరాల మధ్య ఉన్న కేసులు 32.6 శాతం ఉన్నాయి.

# లిక్కర్ కేసు విచారణలో మిథున్ రెడ్డికి ఊరట

- లాయర్‌ను అనుమతించాలన్న వినతికి హైకోర్టు ఓకే



**అమరావతి, ఏప్రిల్ 17, ( వెలుతురు)**

లిక్కర్ స్కాంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 19వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది ఇదే కేసులో శుక్రవారం విచారణకు హాజరు కావాలని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం విదితమే.. కానీ, ఒకరోజు ముందుగానే సిట్ విచారణకు వస్తానని విజయసాయిరెడ్డి సమాచారం ఇవ్వడం.. సిట్ అంగీకరించడం జరిగిపోయాయి.. అయితే విజయసాయి గురువారం సిట్ విచారణకు డుమ్మా కొట్టారు. మరోవైపు, ఏపీ హైకోర్టులో ఎంపీ మిథున్ రెడ్డికి స్వల్ప ఊరట దక్కింది.. ఎంపీ మిథున్‌రెడ్డి పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు.. లిక్కర్ స్కాంలో సిట్ విచారణకు న్యాయవాదిని అనుమతించింది.. అయితే, విచారణ సమయంలో స్టేట్‌మెంట్ రికార్డు చేయటంలో జోక్యం చేసుకోవద్దని ఆదేశాలు ఇచ్చింది హైకోర్టు.. స్టేట్‌మెంట్ ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఎంపీ మిథున్ రెడ్డి లాయర్ కోరగా.. విజిబుల్ సీసీ కెమెరాలు ఉన్న చోట విచారణ జరపాలని న్యాయస్థానం ఆదేశించింది.. కాగా, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కాం జరిగిందని కూటమి నేతల ఫిర్యాదుతో విచారణ మొదలు కావటం.. ఓ సిట్ ను విచారణకు నియమించటం.. గత పదినెలలుగా విచారణ సాగుతూనే ఉన్న విషయం విదితమే.. అయితే, కూటమి ప్రభుత్వానికి ఊహించని విధంగా మాజీ వైసీపీ కీలక నేత సాయిరెడ్డి మద్యం కేసులో కర్త, కర్మ, క్రియ మొత్తం కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ చేసిన లీక్స్ ఏపీ పాలిటిక్స్ లో ప్రకంపనలు సృష్టించాయి.. అంతేకాదు, మద్యం కేసులో విచారణకు వస్తే తనకు తెలిసిన సమాచారం మొత్తం సిట్ అధికారులకు ఇస్తానని గతంలోనే సాయిరెడ్డి ప్రకటించారు..


# అరటి రైతులను ఆదుకోండి



**కడప, ఏప్రిల్ 17, ( వెలుతురు)**

కడప జిల్లా లింగాల మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి పంటలను కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి గురువారం పరిశీలించారు. ప్రభుత్వం వెంటనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎకరాకు 14 వేల ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తోందని, ఒక ఎకరా అరటి సాగుకు రైతుకు లక్ష నుంచి ఒకటిన్నర లక్ష వరకు ఖర్చువుతోందన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.14,000 నేలకొరిగిన అరటి చెట్లు తొలగించడానికి అయ్యే కూలీలకు కూడా సరిపోదన్నారు. అరటి రైతులను ప్రభుత్వం అని విధాలుగా ఆదుకోవాలని అవినాష్ రెడ్డి కోరారు. ప్రభుత్వం వెంటనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు- బీమా ఇవ్వాలి. అకాల వర్షాలకు 750 ఎకరాలలో అరటి పంటకు తీవ్ర నష్టం జరిగింది. గత మూడు వారాలలో 2150 ఎకరాలలో అరటి రైతులు నష్టపోయారు. ప్రభుత్వం ఎకరాకు రూ.14 వేల ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తోంది. ఒక ఎకరా అరటి సాగుకు రైతుకు లక్ష నుంచి ఒకటిన్నర లక్ష వరకు ఖర్చువుతోంది. ప్రభుత్వం ఇచ్చే రూ.14000 నేలకొరిగిన అరటి చెట్లు- తొలగించడానికి అయ్యే కూలీలకు కూడా సరిపోదు. పంట నష్టం అంచనా లోపు భూయిష్టంగా ఉందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు.

# భారీ లాభాలో ముగిసిన స్టాక్‌మార్కెట్లు




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17, ( వెలుతురు)**

భారత స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాలతో ముగిశాయి. ఈ ఉదయం నుంచీ ఏకబిగిన పెరుగుతూ పోయాయి. ఉదయం సెన్సెక్స్, నిఫ్టీ, సూచీలు స్వల్ప నష్టాల్లో ఉన్నా.. తర్వాత నుంచి భారీగా పరుగులు పెట్టాయి. ఒక దశలో నిఫ్టీ 23,861 పాయింట్ల దగ్గర గరిష్టాన్ని తాకింది. సెన్సెక్స్ 78, 566 పాయింట్ల గరిష్టానికి వెళ్లింది. మార్కెట్లు- ముగిసే సమయానికి సెన్సెక్స్ 1508.91 పాయింట్లు- (1.96 శాతం) లాభంతో.. 78,553.20 వద్ద, నిఫ్టీ 414.45 పాయిం(1.77శాతం) లాభంతో.. 23,851.65 పాయింట్ల వద్ద నిలిచాయి. బ్యాంక్ నిఫ్టీ 1,172.45 పాయింట్లు- పెరిగింది. ఆటో, ఫార్మా, ఫైనాన్షియల్ కంపెనీ స్టాక్స్ భారీ ర్యాలీ తీశాయి. దాదాపు 2340 షేర్లు ఇవాళ పుంజుకోవడం విశేషం. 1468 షేర్లు క్షీణించాయి. 149 షేర్ల విలువలో ఎలాంటి మార్పు లేకుండా స్తబ్దుగా ఉన్నాయి. టెలికాం, ÷ఖ బ్యాంక్, ఆయిల్ గ్యాస్, ఫార్మా, ఆటో, ఎనర్జీ, ప్రైవేట్ బ్యాంక్ 1-2 శాతం పెరిగాయి. అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. ఇఊ÷ూ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒక్కొక్కటి 0.5 శాతం పెరిగాయి. భారతీ ఎయిర్-టె-ల్, ఒఈఒఈఒ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎటర్నల్ నిఫ్టీలో ప్రధానంగా లాభాలను ఆర్జించగా, విప్రో, హీరో మోటోకార్ప్, -టె-క్ మహీంద్రా, కోల్ ఇండియా ఇంకా ఓ÷ఔ స్టీల్ నష్టపోయాయి.

# ప్రతిపక్షాలకు లోకేష్..మోడల్

**విజయవాడ, ఏప్రిల్ 17, ( వెలుతురు)**



రాజకీయాల్లో ఎత్తు పల్లాలు ఉంటాయి. గెలుపోటములు కూడా ఉంటాయి. ఇవన్నీ పార్టీలకు వర్తిస్తాయి. దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో అందరికీ తెలిసిందే. 2014 వరకు ఆ పార్టీ హవా నడిచింది. అటు తరువాత బిజెపి శకం ప్రారంభం అయింది. వరుసగా మూడుసార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చింది బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ. అయితే ఇప్పటికీ బీజేపీ హవా నడుస్తూనే ఉంది. అయితే ఇది ఎల్లకాలం ఉంటుందని చెప్పలేం. మొన్నటి వరకు తెలంగాణలో అధికారంలో ఉంది బిఆర్ఎస్. కానీ సార్వత్రిక ఎన్నికల్లో బోణీ కొట్టలేకపోయింది. ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుగులేని బలంతో ఉండేది. కానీ మొన్నటి ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. అంతెందుకు మొన్నటి వరకు ఫెయిల్యూర్ నాయకుడిగా ఉన్నారు నారా లోకేష్. అటువంటి నేత ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో యువ నేతలకు ఇన్స్పైర్ చేసే విధంగా మారారు. తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. ఇబ్బందులను అధిగమించి నిలబడగలిగారు.ఒకప్పుడు లోకేష్ ఒక నాయకుడేనా అనే పరిస్థితి ఉండేది. ఆయన సమర్థతపై అందరిలోనూ అపనమ్మకం ఉండేది. సొంత పార్టీ నేతలే అనుమానించేలా ఉండేది. రాజకీయ ప్రత్యర్థులు అయితే అవమానాలతో రెచ్చిపోయేవారు. కానీ ఇప్పుడు ఆయన పరిస్థితి మారింది. తాను ఒక నాయకుడిగా నిరూపించుకున్నారు. పాలకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఓ పార్టీ భావి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకునే పనిలో ఉన్నారు.

ఒక్క మాటలో చెప్పాలంటే లోకేష్ కు మైనస్ లు కంటే ప్లస్ లే ఎక్కువగా ఉంటున్నాయి.తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కవిత ఇప్పుడు నారా లోకేష్ ను ఫాలో అవుతున్నారు. ప్రస్తుతం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ. అందుకే ఇప్పుడు ఆ పార్టీని బలోపేతం చేయడానికి కుటుంబ సభ్యులంతా రంగంలోకి దిగారు. ఈ క్రమంలో కవిత ఇటీవల సంచలన ప్రకటనలు చేస్తున్నారు. పింక్ బుక్ రాసుకుంటున్నానని.. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే అందరి లెక్కలు తేల్చుతానని హెచ్చరిస్తున్నారు. తాను తన తండ్రి కెసిఆర్ మాదిరిగా మంచి దానిని కాదని.. తాను ఒక రౌడీ అని చెబుతున్నారు. అచ్చం 2024 ఎన్నికల కు ముందు నారా లోకేష్ చెప్పిన మాదిరిగానే కవిత కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా కవిత చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. లోకేష్ కు కాపీ కొడుతున్నారు అని కామెంట్స్ వినిపిస్తున్నాయి.2019లో అధికారంలోకి వచ్చింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అంతులేని విజయంతో ఆ పార్టీ టిడిపి అంతు చూడాలని భావించింది. కేసులతో భయపెట్టింది. అరెస్టులతో ఉక్కు పాదం మోపింది. ఆ సమయంలోనే నారా లోకేష్ పాదయాత్ర చేశారు. రెడ్ బుక్ అంటూ కొత్త ప్రకటన చేశారు. అన్ని ఆ బుక్ లో రాసుకుంటున్నానని.. తప్పకుండా దీనిపై చర్యలు ఉంటాయని చెప్పారు. చెప్పిన మాదిరిగానే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను టార్గెట్ చేస్తున్నారు. తనదైన శైలిలో విరుచుకుపడుతున్నారు. గతంలో టిడిపి విషయంలో తప్పులు చేసిన ఏ వైసీపీ నేతను విడిచి పెట్టడం లేదు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండే వారికి లోకేష్ ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే కవిత తీవ్రస్థాయిలో లోకేష్ మాదిరిగా హెచ్చరికలు పంపారు. తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ అవుతోంది.

# భూభరతి వర్సెస్ ధరణి...

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ( వెలుతురు)**




ధరణిని బంగాళాఖాతంలో కలుపుతూ తెలంగాణలో సరికొత్తగా భూభారతి వచ్చేసింది. ఇన్నాళ్లు రైతుల సహనాన్ని పరీక్షించిన ధరణికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెల్లుచీటి పలికింది. భూ హక్కుల నిర్వహణలో నవ శకాన్ని మొదలు పెట్టింది. రైతుల భూముల హక్కులకు భద్రత, భరోసా ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం సరికొత్తగా తెచ్చిన భూభారతి చట్టం చాలా లెక్కలకు పరిష్కారంగా వచ్చింది. ఉన్నది ఉన్నట్లు.. లెక్కలు పక్కాగా, సమస్యలు తీర్చేలా భూభారతి ఉండబోతోంది. ఇంతకీఒక్కటేమిటి.. ఇలా ఎన్నెన్నో అవకాశాలను, పారదర్శకతను తీసుకొస్తూ తెలంగాణలో భూ భారతి వచ్చేసింది. రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేలా కొత్త వ్యవస్థ వచ్చింది. ప్రతిదానికి కోర్టుల దాకా వెళ్లాల్సిన పని లేదు. తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ ఇలా స్టెప్ బై స్టెప్ పరిష్కార మార్గాలను ఏర్పాటు చేశారు. వ్యవసాయ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు, ఇతర లావాదేవీలన్నీ భూభారతి పోర్టల్ ద్వారానే జరగనున్నాయి.గతంలో ధరణి పోర్టల్ అమలులోకి వచ్చినప్పుడు తలెత్తిన సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రైతులకు అర్థమయ్యేలా 33 మాడ్యూల్స్‌ను 6కు కుదించి యూజర్ ఫ్రెండ్లీగా పోర్టల్‌ను రూపొందించారు. భూభారతి చట్టంలోని 23 అంశాలను దశలవారీగా అమలు చేయనున్నారు. మొదటి దశలో భూముల కొనుగోళ్లు, అమ్మకాలకు సంబంధించిన అంశాలను అమలు చేస్తారు.పోర్టల్ నిర్వహణలో ఏవైనా సమస్యలు తలెత్తుతున్నాయా అన్నది తెలుసుకునేందుకు నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, రంగారెడ్డి జిల్లాలోని కీసర, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలాల్లో ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ కింద స్టడీ చేస్తోంది. భూభారతి పోర్టల్ ద్వారా రైతులు భూమి రిజిస్ట్రేషన్, యజమాని పేరు మార్పు, వివాదాలపై అప్పీల్, రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో తప్పులు సరిచేయడం, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చడం వంటి పనులు చేసుకోవచ్చు.అంతేకాకుండా భూమికి సంబంధించిన ఇతర సమాచారం, నిషిద్ధ భూముల వివరాలు, సర్వే నంబర్ లేదా పట్టాదారు పాస్‌బుక్ నంబర్‌తో భూమి హక్కుల గురించి తెలుసుకోవచ్చు. భూమి మార్కెట్ విలువ, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్, రిజిస్టర్డ్ పత్రాల సమాచారం, భూమి సంబంధిత ఫీజులు ఆన్‌లైన్‌లో చెల్లించే ఈ-చలాన్ సౌకర్యం కూడా ఈ పోర్టల్‌లో అందుబాటులో ఉంటుంది.హక్కుల రికార్డులో తప్పుల సవరణలతో పాటు అక్రమంగా పట్టాలైన ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు కొత్త ROR చట్టం మోక్షం కల్పించబోతోంది. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, ఇంటి స్థలాలకు, వ్యవసాయేతర భూములకు ప్రత్యేక హక్కుల రికార్డు అందుబాటులోకి రానున్నాయి. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడంతో పాటు భూసమస్యల పరిష్కారానికి రెండంచెల అప్పీల్ వ్యవస్థను తీసుకురానున్నారు.భూ రికార్డుల్లో కీలకమైంది, సమస్యాత్మకమైందేంటంటే.. హక్కుల రికార్డులు, తప్పొప్పుల సవరణలే. దీన్ని తాజా చట్టంలో ఈజీ చేశారు. భూరికార్డుల్లో తమ వివరాలు తప్పుగా నమోదైనవారు, భూమి వివరాలు నమోదుకానివారు భూభారతి పోర్టల్‌లో దరఖాస్తు చేసి, సవరించుకోవచ్చు. చట్టం అమల్లోకి వచ్చిననాటి నుంచి ఏడాదిలోపు అప్లై చేసుకోవాలి. దరఖాస్తుదారు సెల్ఫ్ డిక్లరేషన్ తో పాటు పాస్ బుక్, టైటిల్ డీడ్, పహాణీ, ఇతర ఆధారాలను చూపాలి. అధికారులు ఆ భూమితో సంబంధం ఉన్నవారందరికీ నోటీసులు ఇస్తారు.ఎవరైనా వారంలో అభ్యంతరాలు రాతపూర్వకంగా అందించాలి. లేదంటే కేసు మెరిట్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటారు. అభ్యంతరాలు వస్తే విచారణ చేపట్టి 60 రోజుల్లో పరిష్కరిస్తారు. అధికారులు ఇచ్చిన ఉత్తర్వుల మీద నెక్స్ట్ తహసీల్దార్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. అక్కడా న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, ఆపై కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. వారు 30 రోజుల వ్యవధిలో సమాధానం ఇవ్వాలి.హక్కుల నమోదు అధికారి ప్రతి గ్రామంలోని అన్ని భూముల వివరాలతో హక్కుల రికార్డు తయారు చేసి, భూభారతి పోర్టల్‌లో అందుబాటులో ఉంచాలి. ఆబాది, వ్యవసాయేతర భూముల కోసం ప్రత్యేక రిజిస్టర్‌ను గ్రామాల వారీగా తయారు చేసి భూభారతి పోర్టల్‌లో ఇచ్చిన ఫారంలో నమోదు చేయాలి. ఈ భూములపై సర్వే నిర్వహించి మ్యాప్ తయారు చేయాలి. ఇక వివాదాలు లేకుండా, ఆ భూమిపై పూర్తి హక్కులున్న వారికి తహసీల్దార్ తాత్కాలిక భూధార్ కార్డు జారీ చేస్తారు. తర్వాత సర్వే, మ్యాపింగ్ ప్రక్రియలు పూర్తి చేసి శాశ్వత భూధార్ కార్డు ఇస్తారు. ఇక హక్కుల వివరాలు అన్నీ సక్రమంగా ఉంటే.. దరఖాస్తు చేసుకున్నవారికి పాస్ పుస్తకం, టైటిల్ డీడ్ జారీ చేస్తారు.భూముల క్రయవిక్రయదారులు భూ భారతి పోర్టల్‌లో స్లాట్‌బుక్ చేసుకుని.. వివరాలను నమోదు చేయాలి. స్లాట్ ఉన్న రోజున గిఫ్ట్ డీడ్, సేల్‌డీడ్, పాస్‌పుస్తకం, టైటిల్ డీడ్, సీసీఎల్ఏ ఇచ్చిన తేదీ నుంచి సర్వే మ్యాప్ తదితర అవసరమైన పత్రాలు అందజేయాలి. రిజిస్ట్రార్ అవన్నీ పరిశీలించి.. హక్కుల రికార్డులోని వివరాలతో సరిపోల్చుతారు.

అన్నీ సక్రమంగా ఉంటే వెంటనే రిజిస్ట్రేషన్ అయిపోతుంది.తహసీల్దార్ రికార్డులో కొనుగోలుదారు పేరు చేర్చుతారు. కొత్త పాస్ పుస్తకం ఇస్తారు. ఇవే కాదు.. రైతులకు ఉచిత న్యాయ సహాయం, పాస్ బుక్ లలో భూమి పటం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, మోసపూరితంగా హక్కుల రికార్డులు ట్యాంపర్ చేస్తే రద్దు చేసే అధికారం, భూమి హక్కులు ఏ రూపంలో వచ్చినా మ్యుటేషన్ చేసే వెసులుబాటు, భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల అప్పీలేట్ వ్యవస్థ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కు ముందు భూముల సర్వే ఇలాంటివెన్నో ఇప్పుడు భూభారతితో అందుబాటులోకి వచ్చాయి.కొత్త చట్టం ప్రకారం తప్పుల సవరణను ఎవరెవరు చేయాలనే దానిపై నిబంధనల్లో స్పష్టత ఇచ్చారు. మిస్సయిన సర్వే నంబర్ల నమోదు, భూ విస్తీర్ణంలో హెచ్చుతగ్గుల సవరణ కోసం సదరు భూముల మార్కెట్ విలువ 5లక్షలలోపు ఉంటే ఆర్డీవో స్థాయి అధికారి, ఆపై ఉంటే కలెక్టర్ సవరణ చేయాలి. డిజిటల్ సైన్ మిస్సింగ్‌ను ఆర్డీవో స్థాయి అధికారి సవరించవచ్చు. ఆస్తి ఏ తరహాదో నిర్ణయించే అధికారం, సవరించే అధికారం, పట్టాలో ఖాతా నంబర్ సవరించే అధికారం కలెక్టర్‌కు మాత్రమే అప్పగించారు.పేరులో తప్పులు వస్తే సవరించేందుకు.. పట్టా భూమి అయితే ఆర్డీవో, అసైన్డ్ భూమి అయితే కలెక్టర్‌కు అధికారం ఉంటుంది. నిషేధిత జాబితాలో ఉండే భూముల విషయంలో కలెక్టర్‌కే అధికారం కల్పించారు. నాలా నుంచి వ్యవసాయ భూమిగా సవరణ చేసేందుకు.. చదరపు గజాల్లో విక్రయించే పార్ట్ ల్యాండ్స్ విషయంలో అధికారాలను ఆర్డీవోకు కల్పించారు.

## పాదయాత్రకు రెడీ అవుతున్న కవిత

**హైదరాబాద్, ఏప్రిల్ 17, ( వెలుతురు)**



రాజకీయాల్లో ఓ సక్సెస్ ఫార్ములా ఉంటుంది. ఓ ఫార్మాట్ ఉంటుంది. ఆ ఫార్ములా, ఫార్మాట్‌లలో ఎవరైనా ప్రయత్నిస్తే.. విజయం సాధిస్తే.. అదే దారిని మరికొందరు ఎంచుకుంటారు. ఏపీలో నారా లోకేష్ అనుసరించిన ఫార్ములా, ఫార్మాట్‌ను ఇప్పుడు తెలంగాణలో కవిత ఎంచుకుంటున్నారు. ఏపీలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నారా లోకేష్ రెడ్ బుక్ అని ఓ పుస్తకం పట్టుకుని ప్రచారం చేశారు. అందులో చట్టాన్ని ఉల్లంఘించిన వారి పేర్లు రాశానని అధికారంలోకి వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటానని చెప్పేవారు. చర్యలు తీసుకోరేమో అన్న డౌట్ వద్దని చంద్రబాబు మంచి వారే కానీ తాను మాత్రం మూరు?డినని చెప్పేవారు. ఈ మాటలు క్యాడర్ మనసుల్లోకి వెళ్లిపోయాయి. ఆయన ఇమేజ్ పెరిగింది. విజయం కూడా లభించింది. ఇప్పుడు తెలంగాణలో కల్వకుంట్ల కవిత కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేస్తున్నారు. ఇలాంటి రాజకీయమే చేస్తున్నారు. కవిత తమ పార్టీ రంగు అయిన పింక్ బుక్ పేరుతో రాజకీయం చేస్తున్నారు. అలాగే కేసీఆర్ మంచోడే కానీ.. తాను కాస్త రౌడీ టైప్ అని స్వయంగా చెప్పుకున్నారు. తెలంగాణ రాజకీయాలు ఎన్నికల మూడ్ లోకి వెళ్లిపోయిన సూచనలు కనిపిస్తున్నాయి. కవిత తమ పార్టీ నేతలకు భరోసా ఇవ్వడానికి, ధైర్యం చెప్పడానికి.. కాంగ్రెస్ నేతలను బెదిరించడానికి లోకేష్ చూపిన మార్గాన్ని ఎంచుకున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. కవిత ప్రకటన వైరల్ గా మారింది. బీఆర్ఎస్ సభకు వెళ్తే ఊరుకునేది లేదని హెచ్చరికలు వస్తున్నాయని పార్టీ నేతలు ఆమెకు చెప్పడంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. గతంలో లోకేష్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారని కొంత మంది గుర్తు చేసుకుంటున్నారు. లోకేష్ తరహా రాజకీయం చేస్తున్న కవిత.. పాదయాత్ర ఆలోచన కూడా చేస్తే బాగుంటుందని బీఆర్ఎస్ నేతసలు అనుకుంటున్నారు. అయితే ఇప్పటికే కేటీఆర్ పాదయాత్ర చేస్తానని ప్రకటించారు. వచ్చే ఏడాది ఆయన పాదయాత్ర ఉంటుంది. అందుకే కవిత ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వరకూ అంటే తనకు బాధ్యత ఇచ్చిన జిల్లా వరకూ పాదయాత్ర చేసే ఆలోచన చేయవచ్చని అంచనా వేస్తున్నారు. లోకేష్ ఫార్ములా మొత్తానికి అందర్నీ ఆకట్టుకుంటోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ నేతలకు హెచ్చరించారు. తాము పింక్ బుక్ లో అన్ని పేర్లు నమోదు చేసుకుంటున్నామని, అధికారుల నుంచి రాజకీయ నేతల పేర్ల వరకూ నమోదు చేసుకుంటున్నామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తమ పార్టీ కార్యకర్తలను, నేతలను వేధించిన వారిని వదిలపెట్టే ప్రసక్తి లేదని కవిత హెచ్చరించారు. రజతోత్సవ సభకు... వరంగల్ లో ఈ నెల 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు తెలిసిందని, ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటామని తెలిపారు. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదన్న కవిత బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదని ఎంఎల్సీ కవిత వ్యాఖ్యానించారు.

# రజనీ కూలీకి తెలుగులో డిమాండ్

సూపర్ స్టార్ రజనీకాంత్ నుండి సినిమా వస్తుందంటే చాలు ఇండియా వైడ్‌గా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చేస్తుంటారు. చాలా కాలం తర్వాత 'జైలర్' సినిమాతో సత్తా చాటి.. రజనీ మార్కెట్‌ని ఇండస్ట్రీకి తిరిగి పరిచయం చేశాడు. చివరగా 'వేట్టయాన్' చిత్రంతో ఆడియెన్స్ ముందుకు రాగా ఇప్పుడు 'కూలీ' చిత్రంతో రాబోతున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ పూర్తి కావచ్చింది. ఇప్పటికే రజనీకాంత్ కూడా తన షూటింగ్ పార్ట్ ను ముగించేశారు. మిగతా షూటింగ్ పార్ట్ ను లోకేష్ కనగరాజ్ త్వరగా పూర్తి చేసే పనిలో నిమగ్నం అయ్యారు. ఈ మూవీలో నాగార్జున ఓ కీలకమైన పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఈ మూవీ ఆగస్టు 14న విడుదల కానున్నట్లు చిత్రం బృదం వారు ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా.'కూలి' పై తెలుగు ప్రేక్షకులో కూడా భారీ అంచనాలు పెట్టుకున్నారు. దానితో సినిమా తెలుగు హక్కుల కోసం అత్యంత భారీ ధరను డిమాండ్ చేస్తున్నట్లు టాక్. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా తెలుగు వర్షన్ హక్కుల కోసం ఏకంగా రూ.40 కోట్ల వరకు మేకర్స్ డిమాండ్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులో నిజం ఎంతుందో తెలియదు. దాదాపు ఈ మూవీ తెలుగు రాష్ట్రాల్లో రూ.80 కోట్లకు మించిన గ్రాస్ కలెక్షన్లను వసూలు చేయాలి. అలా అయితేనే టాలీవుడ్ బాక్స్ ఆఫీస్ దగ్గర హిట్ స్టేటస్‌ను అందుకునే అవకాశం ఉంటుంది.




# నేను కొంతకాలంగా ఎవరితో కలవకపోవడానికి కారణం ఇదే: నజ్రియా నజీమ్

రాజా రాణి', 'అంటే సుందరానికీ' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలైన ప్రముఖ నటి నజ్రియా నజీమ్. గత కొంతకాలంగా సోషల్ మీడియాకు మరియు ఇతర కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. దీనిపై రకరకాల ఊహాగానాలు వెలువడిన నేపథ్యంలో, నజ్రియా తాజాగా ఒక భావోద్వేగ పోస్ట్ ద్వారా తన మౌనానికి గల కారణాన్ని స్వయంగా వెల్లడించారు. తాను మానసికంగా కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, అందుకే ఈ విరామం తీసుకున్నానని ఆమె స్పష్టం చేశారు. గతేడాది 'సూక్ష్మ దర్శిని' (మలయాళ చిత్రం) షూటింగ్ పూర్తయినప్పటి నుంచి నజ్రియా సోషల్ మీడియాలో గానీ, బయట కార్యక్రమాల్లో గానీ పెద్దగా కనిపించలేదు. దీంతో ఆమె వ్యక్తిగత జీవితంపై పలు వదంతులు మొదలయ్యాయి. ఈ క్రమంలో, నజ్రియా తన అభిమానులను, శ్రేయోభిలాషులను ఉద్దేశిస్తూ ఒక సుదీర్ఘమైన నోట్‌ను విడుదల చేశారు. "నేను కొంతకాలంగా అందరికీ దూరంగా ఉంటున్నాను. కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల సోషల్ మీడియాలో యాక్టివ్‌గా లేను" అని ఆమె తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తన 30వ పుట్టినరోజు వేడుకలు, నూతన సంవత్సర వేడుకలు, చివరకు తన సినిమా విజయోత్సవ కార్యక్రమాలు సహా ఎన్నో ముఖ్యమైన క్షణాలను తాను కోల్పోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలంలో తనను సంప్రదించడానికి ప్రయత్నించిన వారు, తన యోగక్షేమాలు తెలుసుకోవడానికి ఆసక్తి చూపిన వారు, అలాగే తమ సినిమాల్లో పాత్రలు ఇవ్వడానికి ఫోన్లు చేసిన వారి పట్ల తాను స్పందించలేకపోయానని, ఇందుకు అందరినీ క్షమించమని కోరారు. "ఇది నాకు చాలా కఠినమైన సమయం. నేను త్వరలోనే కోలుకుని మీ ముందుకు వస్తాను" అని ఆమె ఆశాభావం ఇచ్చారు. ఇదే సమయంలో, తన పోస్ట్ ద్వారా నజ్రియా పరోక్షంగా తనపై వస్తున్న విడాకుల వదంతులకు కూడా తెరదించారు. కొంతకాలంగా ఆమె భర్త ఫహద్ ఫాజిల్‌తో కలిసి కనిపించకపోవడంతో వారిద్దరూ విడిపోతున్నారనే వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, తన తాజా పోస్ట్ చివరలో ఆమె తన పేరును 'నజ్రియా నజీమ్ ఫహద్' అని స్పష్టంగా పేర్కొనడంతో, ఆ వార్తలకు బలం లేదని తేలిపోయింది. ఈ కష్టకాలంలోనూ ఒక శుభవార్తను పంచుకున్నారు నజ్రియా. తాను ఉత్తమ నటిగా కేరళ రాష్ట్ర చలనచిత్ర పురస్కారాన్ని అందుకున్నట్లు ఆమె తన పోస్ట్ ద్వారా తెలియజేశారు. నజ్రియా చేసిన ఈ ఎమోషనల్ పోస్ట్‌కు పలువురు సినీ ప్రముఖులు, అభిమానుల నుంచి మద్దతు లభిస్తోంది. నటి సమంత కూడా ఈ పోస్ట్‌ను లైక్ చేయడం గమనార్హం. నజ్రియా త్వరగా కోలుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# కేరళ సినిమా అవార్డుల ప్రదానం

## ది గోట్ లైఫ్‌కు 9 అవార్డులు

తిరువనంతపురం వేదికగా 54వ కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డుల వేడుక ఎంతో అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులు, ప్రముఖులు అంతా హాజరు కాగా, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అవార్డులు అందించారు. ఇందులో భాగంగా 'ఆడుజీవితం' చిత్రానికి గాను స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నాడు..అంతే కాదు ఈ చిత్రం మరో తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకొని సత్తా చాటింది. మలయాళ సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఈ 'ఆడు జీవితం' (ది గోట్ లైఫ్) మూవీలో సౌదీలో కూలీలు పడే కష్టాలను చూపిస్తూ.. దర్శకుడు బ్లెస్సీ ఎంతో అద్భుతంగా తెరకెక్కించాడు. గత ఏడాది మార్చి 28న థియేటర్లలో విడుదలైన ఈ మూవీ ఆడియెన్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంది. ఎన్నో ఏళ్ళు కష్టపడి తీసిన ఈ చిత్రం అంచనాలకు తగ్గట్లుగా భారీ విజయం అందుకుంది. ఓవరాల్‌గా రూ.150 కోట్లకు పైగానే వసూళ్లు సాధించి మలయాళంలో అత్యధిక కలెక్షన్లు సాధించింది. ఈ చిత్రంలో అమలా పాల్ హీరోయిన్‌గా నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసింది.'ఆడు జీవితం' చిత్రం ఇలా తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకోవడం హీరోకి ఎంతో గర్వకారణం అని అభినందించారు.



# ఓటీటీలోకి వచ్చేసిన శివంగి చిత్రం

యంగ్ హీరోయిన్ ఆనంది, వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'శివంగి'. క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 7న ప్రేక్షకుల ముందుకు వచ్చి.. బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకుంది. ఈ థ్రిల్లర్ మూవీలో ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ లు అందించారు. బిగినింగ్ నుంచి ఎండింగ్ వరకు ప్రేక్షకుల్ని కట్టిపడేసే స్క్రీన్ ప్లే తో ఈ చిత్రం ప్రేక్షకులను కట్టిపడేసింది. ఇందులో భాగంగా తాజాగా ఎలాంటి ప్రకటన లేకుండా ఈ మూవీ అనూహ్యంగా అప్పుడే ఓటీటీలోకి వచ్చింది. 'శివంగి' మూవీ గురువారం నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ 'ఆహా' లో స్ట్రీమింగ్ అవుతుంది. తెలుగుతో పాటు తమిళ్ లో అందుబాటులోకి వచ్చింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ఆహా ఓటీటీ- సంస్థ వెల్లడించింది.. అలాగే 'ఒకరోజు. జీవితాంతం పోరాటం. సత్యభామ కథ మిమ్మల్ని ప్రతిదానికి ప్రశ్నించేలా చేస్తుంది. అది హత్యా లేక ఆత్మహత్యా?' అంటూ క్యాప్షన్ ఇచ్చారు.




# ఆర్ఆర్ఆర్‌లో ఎన్టీఆర్ అసమాన నటన

## జపాన్‌లో డాక్యుమెంటరీ విడుదలపై రాజమౌళి ప్రశంసలు

స్టార్ హీరో ఎన్టీఆర్‌పై దర్శక ధీరుడు రాజమౌళి ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ జపాన్‌లో విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా జపాన్ వెళ్లిన రాజమౌళి అక్కడి మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని 'కొమురం భీముడో' పాట గురించి ప్రస్తావించారు. కొమురం భీముడోలాంటి కష్టమైన పాటను చిత్రీకరించడం నాకు చాలా సులభమైందంటే దానికి కారణం ఎన్టీఆర్ అనిప్రశంసించాడు. అతడు గొప్ప నటుడని అందరికీ తెలుసు. కానీ, ప్రత్యేకించి ఆ పాటలో తారక్ నటన మరో స్థాయిలో ఉంటుంది. అతడి శరీరంలోని అణువణువుతోనూ హావభావాలు పలికించాడు. నేను ఆ పాట చిత్రీకరణలో అతడి ముఖంపై కెమెరా పెట్టి పాట ప్లే చేశాను అంతే. అది ఎంతో గొప్పగా వచ్చింది. ఈ పాట వెనక కొరియోగ్రాఫర్ ప్రతిభ కూడా ఉంది. తారక్‌ను ఎలా కట్టాలి, ఎలా వేలాడదీయాలో బాగా ఆలోచించి కొరియోగ్రఫీ చేశారని రాజమౌళి గుర్తు చేశారు. ఈ సినిమా తెర వెనక సంగతులతో రూపొందించిన 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలై మంచి ఆదరణను సొంతం చేసుకుంది. ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఎన్టీఆర్ బాలీవుడ్‌లోనూ తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో వార్2లో నటిస్తున్నారు.




# ఓదెలకు సీక్వెల్‌గా..ఓదెల-2 మూవీ

## అరంధతి, అఖిండల కలయికలా సాగినకథ

మంచి ఆదరణ దక్కించుకున్న సినిమా 'ఓదెల రైల్వేస్టేషన్'. - క్రైమ్ థ్రిల్లర్‌గా ముస్తాబైన ఈ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ నేపథ్యంతో 'ఓదెల 2'ను తీసుకొచ్చారు దర్శక, రచయిత సంపత్ నంది. తమన్నా కీలక పాత్ర పోషించిన ఈ చిత్రం విడుదలయ్యింది. ఇది ఓదెల గ్రామంలో జరిగే కథ. ఆ ఊరిలో కొత్తగా పెళ్ళైన అమ్మాయిల్ని అత్యాచారం చేసి చంపుతున్న తిరుపతి ని అతని భార్య రాధ (హెబ్బా పటేల్) నరికి చంపి జైలుకు వెళ్తుంది. తిరుపతి పీడ విరగడైందని ప్రజలు ఆనందపడేలోపు అతని ఆత్మ.. ప్రేతాత్మగా మారి ఊరి ప్రజలపై పగ తీర్చుకోవడం మొదలు పెడుతుంది. ఊరిలో రెండు పెళ్లిళ్లు జరగ్గా.. తిరుపతి ప్రేతాత్మ వేరొకరి శరీరంలోకి ప్రవేశించి, ఆ నవ వధువుల్ని అత్యాచారం చేసి చంపేస్తుంది. దీంతో తిరుపతి భయంకర దుష్టశక్తిగా మారాడన్న విషయం ఓదెల వాసులకు తెలుస్తుంది. మరి ఆ తర్వాత ఏమైంది? తిరుపతి ప్రేతాత్మ ఓదెలలో ఇంకెన్ని ప్రాణాలు బలి తీసుకుంది? ఓదెలను కాపాడటానికి వచ్చిన నాగ సాధువు భైరవి (తమన్నా)కి.. తిరుపతి ప్రేతాత్మకు మధ్య ఎలాంటి పోరు నడిచింది?అన్నది చిత్ర కథ. ఓదెల తొలి భాగం కథ ఎక్కడైతే ముగిసిందో.. అక్కడి నుంచే ఈ సీక్వెల్ కథ మొదలవుతుంది. అయితే అది పూర్తిగా క్రైమ్ థ్రిల్లర్ సినిమాగా సాగితే.. ఇది మాత్రం ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైంది. కథలో 'అరుంధతి' ఛాయలు..

కథానాయిక క్యారెక్టరైజేషన్ విషయంలో 'అఖండ' చిత్రం గుర్తు రాక మానవు. దర్శకుడు సంపత్ కథను రాసిన తీరు.. తెరపైకి తీసుకొచ్చిన విధానం చూస్తే ఈ రెండు హిట్ సినిమాల్ని మిక్సీలో వేసి బయటకు తీశాడేమో అన్న ఫీలింగే కలుగుతుంది. ఓదెల'లో తిరుపతి తలను పట్టుకుని రాధ పోలీస్‌స్టేషన్‌కు రావడంతో కథ మొదలవుతుంది. అక్కడి నుంచి ప్రేక్షకుల్ని కథలో వెనక్కి తీసుకెళ్లాడు దర్శకుడు. రాధ జైలుకు వెళ్లాక తిరుపతి శవానికి ఊరి ప్రజలు సమాధి శిక్ష విధించడం.. కట్ చేస్తే ఆ వెంటనే అతను ప్రేతాత్మగా పురుడు పోసుకోవడం.. సమాధి నుంచి బయటకొచ్చి నవవధువును అత్యాచారం చేసి హత్య చేయడం.. ఎలిమెంట్స్ అన్నీ థ్రిల్లింగ్‌గానే ఉంటాయి. కానీ, ఆ తర్వాత నుంచే కథంతా రొటీన్‌గా మారిపోతుంది. తిరుపతి ఆత్మ పదే పదే ఒకే రీతిలో సమాధిలో నుంచి బయటకొచ్చే తీరు.. నవవధువుల్ని బలి తీసుకునే విధానం అంతా రిపీట్ మోడ్‌లో చూస్తున్నట్లే ఉంటుంది. విరామానికి ముందు భైరవి పాత్రను కథలోకి తీసుకొచ్చారు దర్శకుడు. దీనికోసం ఆవుల్ని కాపాడే యాక్షన్ సీక్వెన్స్‌తో ఆమెకు ఓ ఎలివేషన్‌ను ఏర్పాటు- చేశారు. ద్వితీయార్థం పూర్తిగా భైరవి ÷ఎ తిరుపతి ప్రేతాత్మ నేపథ్యంలో సాగుతుంది. కానీ, వీళ్లిద్దరి మధ్య జరిగే పోరులో బలమైన సంఘర్షణ కనిపించదు. 'అరుంధతి'లో పశుపతి భీకర ప్రేతాత్మగా మారడానికి బలమైన బ్యాక్‌స్టోరీ ఉంటుంది. కానీ, దీంట్లో తిరుపతి అంతటి స్థాయి భీకర ప్రేతాత్మగా మారడాన్ని మెచ్చే విధంగా చూపించలేకపోయారు. అలాగే భైరవిగా తమన్నా పాత్రకు ఇచ్చిన ఎలివేషన్‌కు.. ఆ తర్వాత తిరుపతి ప్రేతాత్మతో జరిగే పోరులో ఆమె తలపడే విధానానికి అసలే మాత్రం పొంతన ఉండదు. ఓ మామూలు ప్రేతాత్మ ముందు శివశక్తి అయిన ఆమె పదే పదే నిలువలేకపోవడమన్నది సగటు- ప్రేక్షకుడికి రుచించదు. పతాక సన్నివేశాల్లో భైరవి, తిరుపతి ప్రేతాత్మ మధ్య జరిగే ఓ భీకర పోరు, మాస్ మూమెంట్స్ ప్రేక్షకుల్ని కాస్త మెప్పిస్తాయి. అయితే కథనంలో బలం లేదన్న తీరు సగటు ప్రేక్షకుడు చర్చించుకోవడం గమనార్హం.



# తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసిన
విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్ల బిల్లును
పార్లమెంట్‌లో ఆమోదించి 9వ షెడ్యూలులో చేర్చాలని

## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# బీసీల మహాధర్నా

తేది: 18-04-2025
ఉ॥ 10.00 గం॥ల నుండి
వేదిక: ఇందిరాపార్క్ ధర్నాచౌక్, హైదరాబాద్

**మేకపోతుల నరేందర్ గౌడ్**
రాష్ట్ర అధ్యక్షులు | తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం
9849983139

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com